బుధవారం 22 మే 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

### కమీషన్ల కక్కుర్తితో
## ఆరోగ్యశ్రీ నిర్వీర్యం

- ఆసుపత్రులకు బకాయిలు పెట్టి.. కాంట్రాక్టర్లకు చెల్లింపులా?
- కేంద్ర నిధులనూ దారి మళ్లించిన జగన్‌రెడ్డి
- మాజీ మంత్రి దేవినేని విమర్శలు



5




పోలింగ్‌బూత్‌లో ఈవీఎం ధ్వంసం చేస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ రోజున స్వయంగా బూత్‌లోకి ప్రవేశించి ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి వీడియో ఒకటి ఆలస్యంగా వెలుగు చూసింది. పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రంలోకి దౌర్జన్యంగా ప్రవేశించిన పిన్నెల్లి అక్కడి ఈవీఎంను నేలకేసి కొట్టి పగలగొట్టారు. అడ్డుకున్న టీడీపీ ఏజెంట్‌పై పిన్నెల్లి అనుచరుడు దాడికి పాల్పడి, తీవ్రంగా గాయపర్చారు. ఈవీఎంను పిన్నెల్లి ధ్వంసం చేస్తున్న దృశ్యాలు సీసీ టీవీల్లో రికార్డయ్యాయి. అయితే, సాక్షాత్తూ ఎమ్మెల్యే ఈవీఎంను ధ్వంసం చేయడాన్ని ఈసీ తీవ్రంగా పరిగణిస్తోంది. ఘటనపై కఠినంగా వ్యవహరించాలని డీజీపీని ఆదేశించింది. మాచర్ల పరిధిలో 7చోట్ల ఈవీఎంలను ధ్వంసం చేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదవ్వడం గమనార్హం.

# ఆరోగ్యశ్రీకి అనారోగ్యం!




- సేవలు అందించలేమన్న ఏపీ స్పెషాల్టీ ఆస్పత్రులు
- నేటినుంచి ఆరోగ్యశ్రీ కేసుల నిలిపివేత
- ఆగస్టు నుంచీ బకాయిలు రూ.1500 కోట్లు
- సర్కారు చెల్లించింది రూ.50 కోట్లు మాత్రమే
- ఆస్పత్రుల నిర్వహణ కష్టమవుతోంది: బుసిరెడ్డి
- జగన్ ప్రచార పిచ్చికి వైద్యశాఖ బలి
- పేదల వైద్యంపై జగన్నాటకం
- మా ఆరోగ్యాలు ఏమవ్వాలంటూ జనం గగ్గోలు...

పేదల వైద్యానికి పెద్దపీట వేశామని ఇప్పటి వరకూ గప్పాలు కొట్టుకుంటూ వచ్చిన సీఎం జగన్.. నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించకుండా పేదలకు ఆరోగ్యశ్రీ వైద్యమే అందకుండా చేసేశారు. రూ.1500 కోట్లమేర బకాయిలు పేరుకుపోవడంతో.. ఆరోగ్యశ్రీ కేసులు స్వీకరించేది లేదని ఏపీ స్పెషాల్టీ ఆస్పత్రులు తెగేసి చెప్పేశాయి. నేటినుంచి స్పెషాల్టీ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కేసులను స్వీకరించే అవకాశం లేదు. నిజానికి ఆరోగ్యశ్రీ చాలాకాలంగా అస్వస్థతతోనే నడుస్తోంది. ఎన్నికల సమయంలో.. ఆరోగ్యశ్రీ పథకం అద్భుతమని, ఉచిత వైద్యాన్ని రూ.25 లక్షలకు విస్తరించామని డబ్బాలు కొట్టిన జగన్‌రెడ్డి, నెట్‌వర్క్ ఆస్పత్రులకు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ పెట్టి.. పేదల ఆరోగ్య విపత్తుకు రోడ్డువేశారు. దీంతో, ప్రాణాపాయ స్థితిలో ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందనప్పుడు ప్యాకేజీ రూ.25 లక్షలకు పెంచితే ఏంటి? కోటికి పెంచితే ఏంటి? అన్న ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. ఆరోగ్యశ్రీ కింద ఉచిత సేవలు అందకపోతే పేదల ఆరోగ్యం ఏమైపోవాలన్న భయాందోళన రాష్ట్రంలో వ్యక్తమవుతోంది.

- పూర్తి కథనం 4లో..





## ఏం చేద్దాం?

రాష్ట్రంలో చోటుచేసుకున్న ఎన్నికల హింసపై సిట్ నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపిన నేపథ్యంలో.. తదుపరి ఎన్నికల సంఘం నుంచి వచ్చే ఆదేశాల కోసం ఏపీ 'చీఫ్'లు ఎదురు చూస్తున్నారు. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సిట్ ప్రాథమిక నివేదికపై ఇద్దరు బాస్‌లు చర్చించడమే కాకుండా, ఈసీ నుంచి తదుపరి ఆదేశాలు వస్తే తీసుకోవాల్సి చర్యలపైనా చర్చించినట్టు విశ్వసనీయ సమాచారం.

2

### జగన్‌రెడ్డివి
## దొంగ అరుపులు

- అధికారులకు కులం రంగు పులిమే ప్రయత్నం
- వాస్తవంలో జగన్‌రెడ్డి సామాజిక వర్గీయ అధికారులే హింసకు బాధ్యులు

- వివరాలు 7 పేజీలో..



### జగన్ని మోస్తే
## అధికారులే బలి

గతంలో ఎంతోమంది జైలుపాలయ్యారన్న టీడీపీ నేత బొండా ఉమా

- వివరాలు 3 పేజీలో..

### తప్పు చేయకపోతే
## పిన్నెల్లి ఎందుకు పరారయ్యారు

- ధ్వజమెత్తిన టీడీపీ నేతలు బ్రహ్మారెడ్డి, శ్రీకృష్ణదేవరాయలు

- వివరాలు 6 పేజీలో..

## హింసకు సూత్రధారులు ఆ ముగ్గురే

- సీఎస్ జవహర్‌రెడ్డి, గత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ మాజీచీఫ్ సీతారామాంజనేయులు కనుసన్నల్లోనే దాడులు
- మాజీ ఎంపీ కనకమేడల డిమాండ్

- వివరాలు 5 పేజీలో..

### చంద్రబాబు విదేశీ పర్యటనపై
## సాక్షిలో తప్పుడు రాతలు

మండిపడిన టీడీపీ నేత ఆనందబాబు

- జగన్‌రెడ్డిలా ఆయనపై కోర్టు ఆంక్షలు లేవు
- సీబీఐ,ఈడీ కేసులున్న జగన్‌రెడ్డి విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలి
- సాక్షి మీడియాలో అడ్డగోలు అబద్ధాలతో బురద జల్లుతారా?



3

# వైసీపీ జెండా పీకేసినట్టే!?



- ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలతో నేతల్లో నైరాశ్యం
- ఏమాత్రం ధైర్యాన్నివ్వని సీఎం జగన్ కౌంటర్
- లండన్ నుంచి ఇంకా జాకీలేస్తున్న అధినేత?
- మరోపక్క.. ఏపీ నుంచి ఐ'ప్యాకప్!
- పీకేలు.. ఐ-ప్యాక్‌లు అంతా ఒక్కటే: బొత్స నిర్వేదం

2



2019 ఎన్నికల పోలింగుకు ముందే రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్.. వైసీపీ ఘన విజయాన్ని ప్రకటించాడు. ముఖ్యమంత్రి వైఎస్ జగనేనంటూ శుభాకాంక్షలూ ప్రకటించాడు. 2024 ఎన్నికల పోలింగుకు ముందే అదే రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్.. వైసీపీ ఘోర పరాజయాన్ని ప్రకటించాడు. ముఖ్యమంత్రి స్థానంలో వైఎస్ జగన్ ఉండే అవకాశమే లేదంటూ నొక్కి మరీ వక్కాణించాడు. ఏ వ్యూహాలతో ఏపీ రాజకీయాల్లో వైసీపీని బలంగా నాటాడో.. అందుకు భిన్నమైన వ్యూహాలను అనుసరించిన వైసీపీ ఈసారి విజయం సాధించేది లేదంటూ ప్రశాంత్ కిషోర్ పార్టీ ఉనికిని పీకేశాడు. ఆనాడు గెలిపించిన వ్యూహకర్తే.. ఈనాడు పదేపదే వైసీపీ ఓటమిని బల్లగుద్ది చెప్తుంటే.. పార్టీ నేతలు పూర్తిగా నైరాశ్యంలో కూరుకుపోతున్నారు.

# వైసీపీ జెండా పీకేసినట్టే!?



- ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలతో నేతల్లో నైరాశ్యం
- ఏమాత్రం ధైర్యాన్నివ్వని సీఎం జగన్ కౌంటర్
- లండన్ నుంచి ఇంకా జాకీలేస్తున్న అధినేత?
- మరోపక్క.. ఏపీ నుంచి ఐ'ప్యాకప్!
- పీకేలు.. ఐ-ప్యాక్‌లు అంతా ఒక్కటే: బొత్స నిర్వేదం



అమరావతి (చైతన్య రథం): 2019 ఎన్నికల పోలింగుకు ముందే రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్.. వైసీపీ ఘన విజయాన్ని ప్రకటించాడు. ముఖ్యమంత్రి వైఎస్ జగనేనంటూ శుభాకాంక్షలూ ప్రకటించాడు. 2024 ఎన్నికల పోలింగుకు ముందే అదే రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్.. వైసీపీ ఘోర పరాజయాన్ని ప్రకటించాడు. ముఖ్యమంత్రి స్థానంలో వైఎస్ జగన్ ఉండే అవకాశమే లేదంటూ నొక్కి మరీ వక్కాణించాడు. ఏ వ్యూహాలతో ఏపీ రాజకీయాల్లో వైసీపీని బలంగా నాటాడో.. అందుకు భిన్నమైన వ్యూహాలను అనుసరించిన వైసీపీ ఈసారి విజయం సాధించేది లేదంటూ ప్రశాంత్ కిషోర్ పార్టీ ఉనికిని పీకేశాడు. ఆనాడు గెలిపించిన వ్యూహకర్తే.. ఈనాడు పదేపదే వైసీపీ ఓటమిని బల్లగుద్ది చెప్తుంటే.. పార్టీ నేతలు పూర్తిగా నైరాశ్యంలో కూరుకుపోతున్నారు. పరిస్థితిని అర్థం చేసుకున్న సీఎం జగన్.. విదేశాలకు వెళ్తూ వెళ్తూ పార్టీకి గట్టిగా గాలికొట్టినా, వెనక నిలబడిన వైసీపీ నేతల ముఖాల్లో వెలుగు కనిపించలేదు. మరోపక్క లండన్ చేరుకున్న జగన్.. అక్కడి నుంచీ పార్టీకి జాకీలేస్తున్నారు. తాజాగా.. జగన్ లండన్ నుంచి షేర్ చేసినట్టు ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. వైసీపీ గెలుపుపై జగన్ ధీమాతో ఉన్నట్టు నమ్మించడానికి ప్రయత్నిస్తున్నట్టే ఉంది అది. కానీ, అగ్రనేత మాటల్ని పార్టీ నేతలు సైతం విశ్వసించలేకపోతున్నారు. ఏపీ స్టేట్ నుంచి వైఎస్సార్సీపీ జెండా పీకేసినట్టేనన్న భావనే వాళ్లలో ప్రస్ఫుటమవుతోంది.

సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి ఖాయమని పోలింగుకు ముందే నిశ్చితాభిప్రాయానికి వచ్చేసిన పార్టీ శ్రేణులు.. పోలింగ్ సరళి చూసిన తరువాత పూర్తిగా నీరుగారిపోవడం తెలిసిందే. 'మేమే ప్రతిపక్షం'అంటూ కొందరు వైసీపీ నాయకులు మాటలు జారుతుంటే... ఓటమి గుబులు తట్టుకోలేక కొంతమంది వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అజ్ఞాతంలోకి వెళ్లిపోతున్న సమాచారం రోజుకొక్కటిగా అందుతోంది. మరోపక్క వర్తమాన ఎన్నికల్లో కూటమిదే గెలుపంటూ సెఫాలజిస్టులు, వ్యూహకర్తలు, రాజకీయ విశ్లేషకులు,సర్వేల పండితులు ముక్తకంఠంతో చెప్తుంటే.. వైసీపీ పూర్తిగా నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతోంది.పోలింగు రోజునే పరిస్థితిని అర్థం చేసుకున్న వైసీపీ.. అధికారానికి దూరమవుతున్నామన్న ఫ్రస్టేషన్‌లో ఎన్నికల హింసకు తెరలేపింది. అధికార మదంతో పాల్పడిన కుట్రే ఇప్పుడు బూమరాంగై పార్టీకి బలంగా తగిలే పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల హింసపై అధ్యయనం చేస్తోన్న సిట్ దర్యాప్తులో.. పోలీసులను వత్తిళ్లకు గురిచేసింది పాలకపక్షమేనన్న కుట్ర బట్టబయలయ్యే పరిస్థితి కనిపిస్తుండటంతో.. వైసీపీ మరింత నిస్తేజంలో కూరు కుపోయినట్టు కనిపిస్తోంది. పార్టీకి సంబంధించిన ఏ అంశంపైనానా నోళ్లేసుకుని పడిపోయే 'ఫైర్ బ్రాండ్లు'.. తామే గెలుస్తామో లేదోనన్న భయంతో కుక్కిన పేనుల్లా సైలెంట్‌గా ఉండిపోతున్నారు. దీంతో వైసీపీ వాయిస్ ఎక్కడా వినిపించడం లేదు.

ఇదిలావుంటే -పోలింగు ముగిసిన తరువాత రెండు రోజులపాటు బాహ్యప్రపంచానికి దూరంగావున్న వైసీపీ అగ్రనేత జగన్.. విశ్రాంతి పేరిట విదేశాలకు వెళ్లిపోవడం తెలిసిందే. పార్టీ నేతలతో ఎలాంటి సమావేశాలు, సమీక్షలు జరపకుండానే.. గత ఎన్నికల కంటే ఎక్కువ స్థానాలు సాధించబోతున్నామన్న పడిగట్టు మాట ఒకటి ప్రకటించేసి, సీఎం జగన్ విమానం ఎక్కేశారు. ఐ-ప్యాక్ కేంద్రం నుంచి జగన్ ఓ ప్రకటన చేసే వరకూ ఓపికగావున్న సలహాలు, సూచనల బృందం.. జగన్ విమానం ఎక్కగానే ఇక్కడ మూటా ముల్లె సర్దేసిందన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది. సింపుల్‌గా చెప్పాలంటే -ఐ ప్యాక్ వైసీపీకి ప్యాకప్ చెప్పేసిందని సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది. వైసీపీ ఓటమిని ముందుగానే ఊహించిందో ఏమోకాని ఐ-ప్యాక్ సిబ్బంది.. ఏపీ నుంచి డేరా లేపేసిందని మంగళవారం నుంచీ ఈ ప్రచారం ముమ్మరమైంది.

### 300 మంది ఉద్యోగులు గుడ్ బై

ఏపీకి ఐ-ప్యాక్ బృందం గుడ్ బై చెప్పేసిందా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. తాడేపల్లి ప్యాలెస్‌కు సమీపంలోని ఓ భవనం నుంచీ వైసీపీ ఎన్నికల వ్యూహాల నిర్వహణలో నిమగ్నమైన ఐ ప్యాక్.. గప్‌చిప్‌గా ప్యాకప్ చెప్పేసిందని వైసీపీ ద్వితీయ శ్రేణివర్గాల నుంచే బలహీనంగా వినిపిస్తోంది. ఐ-ప్యాక్‌లో ఉన్నట్టుండి 300మంది ఉద్యోగులు వెళ్లిపోయారన్నది సోషల్ మీడియా సమాచారం కూడా. ఐదు రోజుల కిందటే విజయవాడలోని ఐ-ప్యాక్ కార్యాలయానికి వైసీపీ అగ్రనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెళ్లి ఇకమీదట వైఎస్సార్సీపీకి ఐ-ప్యాక్ సేవలు కొనసాగుతాయని ప్రకటించడం.. జగన్ స్టయిల్ డ్రామాగా అభివర్ణిస్తున్నారు. అప్పటికే ఐ-ప్యాక్ మూటా ముల్లె సర్దేసుకోవడం జరిగిపోయిందని, పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపడానికే జగన్ అలా ప్రకటించా రన్న వాదనా లేకపోలేదు. ఇప్పుడు అక్కస్మాత్తుగా ఉద్యోగులు సామూహికంగా మాయమైపోవడం హాట్ టాపిక్ అయ్యింది.

### ఆయనే.. సగం 'పీకే'శాడు..!

గత ఎన్నికల్లో వైసీపీ అంతులేని విజయానికి ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పెద్ద కారణం. అప్పటి పరిస్థితులకు పీకే వ్యూహాలు ఏపీలో అద్భుతంగా పనిచేశాయన్న టాక్ వచ్చింది. తెదేపా సర్కారుపై వైసీపీ అణువణువునా విషం చిమ్మడంలో.. పీకే పెద్ద పాత్రే పోషించారు. రాష్ట్ర ప్రజలను వైసీపీవైపు టర్న్ అయ్యేలా చేయగలిగారు. 2019 ఎన్నికల పోలింగ్ పూర్తైన రోజే వైసీపీ ఘనవిజయాన్ని పీకే ప్రకటించడమే కాదు, జగన్‌కు శుభాకాంక్షలూ చెప్పేశారు. అలా.. ఏపీలో వైసీపీ సర్కారును బలంగా పాతిన వ్యూహకర్తగా పీకే పేరుబడ్డారు. అయితే, అదే పీకే ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయాన్ని పదేపదే తేల్చి చెప్తున్నారు. అంటే.. తాను పాతిన ప్రభుత్వం కూకటివేళ్లతో 'పీకేస్తున్నదీ' ప్రశాంత్ కిషోరే. పోలింగుకు ముందునుంచే వైసీపీ ఓటమిని అదే పనిగా చెబుతూ వైసీపీ శ్రేణుల్లో కలవరానికి కారణమయ్యారు పీకే. పోలింగ్ తరువాత వైసీపీ శ్రేణుల్లో ఒక కరమైన ఆందోళన కనిపించడానికి పీకే మాటలు ప్రధాన కారణం కాదనలేం. దాన్ని కప్పి పుచ్చుకుంటూ ఎన్నికల కమిషన్, అధికార యంత్రాం గం పనితీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ వచ్చిన వైసీపీ మూకలు, ఎన్నికల హింసను ప్రేరేపించడానికి తెగ బడ్డాయి. అలా, కూటమి గెలుపును దాదాపుగా నిర్ధారించిందీ వైసీపీనే. పోలింగ్‌కు ముందు -'వైసీపీ ఓటమి ఖాయ'మని ప్రశాంత్ కిషోర్ ఓ ఛానెల్ ఇంటర్వ్యూలో స్పష్టం చేస్తే.. ఆ గుబులు నుంచి నేతలను బయటపడేసేందుకు ఐ-ప్యాక్ టీందగ్గర జగన్ 'గెలుపు ఖాయం' అన్న కౌంటర్ ఇచ్చారు. జగన్ ధీమాను చూసి నేతలు నెమ్మదిస్తున్న సమయంలో.. ఓ జాతీయ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ప్రశాంత్ కిషోర్ వైసీపీ గాలిని పూర్తిగా తీసేశారు. జగన్ ఘోర పరా జయాన్ని మళ్లీ ప్రస్తావించారు. ఏపీలో జగన్‌కు దారుణ ఓటమి ఎదురుకానుందని తేల్చేశారు. ఎన్నికల విజయంపై జగన్ ధీమా వ్యక్తం చేయడంపై స్పంది స్తూ.. 'దేశంలో ప్రతి ఒక్కరూ గెలుస్తామనే చెబుతారు. గత రెండు ఎన్నికల్లో రాహుల్‌గాంధీ సైతం గెలుస్తా మని చెప్పారు. గెలిచారా? అంతెందుకు 2014 ఎన్నికల్లో కూడా గెలుస్తామని జగనే ప్రకటించారు. నాలుగు రౌండ్లు పూర్తయిన తరువాత కూడా ఇంకా పుంజుకుంటామని, గెలుస్తామనే రాజకీయ నాయకులు చెప్తారు. ఎన్నికల్లో ఇదంతా అత్యంత సహజంగా జరిగేదే. ఓటమి స్పష్టంగా కనిపిస్తున్నా.. ఒప్పుకునే స్థితిలో సీఎం జగన్ లేరు' అంటూ జగన్ కౌంటర్‌కు ప్రతి కౌంటర్ వేశారు ప్రశాంత్ కిషోర్. మొత్తానికి పీకే వ్యాఖ్యలతో వైసీపీ నేతలలో కొద్దిపాటి ఆశలూ పూర్తిగా నీరుగారినట్టే కనిపిస్తోంది. ఆ పార్టీ నేతలకు కంటిమీద కునుకు లేకుండా ప్రశాంత్ కిషోర్ చేశారన్నది కాదనలేని వాస్తవం.


### పీకేలు.. ఐ-ప్యాక్‌లు అంతా ఒక్కటే: బొత్స

పార్టీ అగ్రనేత విదేశీ పర్యటనలో ఉండటం, వైసీపీ నేతల్లో నైరాశ్యం అలముకోవడంతో ధైర్యం నింపే బాధ్యత మంత్రి బొత్స తీసుకున్నట్టు కనిపిస్తోంది. అందుకే -మంగళవారం ప్రశాంత్ కిషోర్, ఎన్నికల కన్సల్టెన్సీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'వైసీపీ భవిష్యత్ చెప్పడానికి ప్రశాంత్ కిషోర్ ఏమైనా బ్రహ్మ? నిజానికి ప్రశాంత్ కిషోర్ ఓ క్యాష్ పార్టీ. పీకే గిమ్మిక్కులు చేస్తాడు తప్ప, పార్టీలను గెలిపించే సీన్ లేదు. గత ఎన్నికల్లో వన్ టైం వ్యవహారం అనుకున్నాం, తర్వాత వదిలేశాం. ప్రస్తుతానికి ఐ-ప్యాక్ నిర్మాణత్మకంగానే ఉందని అనుకుంటున్నాం. ప్రశాంత్ కిషోరైనా.. ఐ-ప్యాక్ అయినా తాత్కాలికం. వైసీపీ శాశ్వతం. కో-ఆర్డినేషన్ కోసం ఐ-ప్యాక్ సంస్థ సేవలు తీసుకున్నాం. కన్సల్టెన్సీ సంస్థలు ఎన్నైనా చెబుతాయి, నిర్ణయం తీసుకోవాల్సింది మేమే. ఐ-ప్యాక్ చెప్పిన వారికే వైసీపీ టికెట్లు ఇచ్చామన్నది అవాస్తవం. ఐ-ప్యాక్ ఓ జాబితా ఇస్తుంది.. అందులో నుంచి అభ్యర్థులను పార్టీ సెలక్ట్ చేసుకుంది' అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ నర్మగర్భ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. బొత్స వ్యాఖ్యలు.. ఐ-ప్యాక్ ప్యాకప్ చెప్పేసిందన్న ప్రచారానికి, వైసీపీ ఓటమి అంచనాలకు బలం చేకూరుస్తున్నట్టే ఉంది.

# ఏం చేద్దాం?

- సిట్ నివేదికపై 'చీఫ్'ల మల్లగుల్లాలు
- సీఎస్, డీజీపీ సుదీర్ఘ భేటీ
- ఈసీ ఆదేశాల కోసం ఎదురు చూపు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో చోటుచేసుకున్న ఎన్నికల హింసపై సిట్ నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపిన నేపథ్యంలో.. తదుపరి ఎన్నికల సంఘం నుంచి వచ్చే ఆదేశాల కోసం ఏపీ 'చీఫ్'లు ఎదురు చూస్తున్నారు. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర పధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సిట్ ప్రాథమిక నివేదికపై ఇద్దరు బాస్‌లు చర్చించడమే కాకుండా, ఈసీ నుంచి తదుపరి ఆదేశాలు వస్తే తీసుకోవాల్సి చర్యలపైనా చర్చించినట్టు విశ్వసనీయ సమాచారం. ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఏర్పాటైన సిట్ దర్యాప్తులో పోలీసుల వైఫల్యాలు వెలుగుచూడటం తెలిసిందే. పల్నాడు. తిరుపతి, అనంతపురం జిల్లాల్లో రెండు రోజులుగా విస్తృతంగా పర్యటించిన సిట్ బృందాలు ఆరు నియోజకవర్గాల పరిధిలో తీవ్ర హింసాత్మక ఘటనలకు సంబంధించి నమోదైన 33 కేసులను పరిశీలించాయి. వీటికి సంబంధించిన 150 పేజీల సమగ్ర నివేదికను సిట్ అధిపతి వినీత్ బ్రిజ్‌లాల్, ఎస్పీ రమాదేవి సోమవారం సాయంత్రం డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు అందజేశారు. సిట్ వేదికను ఎన్నికల సంఘానికి సోమవారం రాత్రే పంపించినట్టు పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో సిట్ నివేదిక కలకలం రేపుతోంది. ఈసీ నుంచి ఎలాంటి ఆదేశాలు వస్తాయోనని పోలీసుశాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇదిలావుంటే, సిట్ నివేదికను తక్షణం బహిర్గతం చేయాలని విపక్షాలు బలంగా డిమాండ్ చేస్తున్నాయి. పాలకపక్షం వైసీపీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అనుకూలంగా పని





చేస్తున్నారన్న ఆభియోగాలు బలంగా వినిపిస్తున్న తరుణంలో.. వైసీపీ అనుకూల పోలీసులను కేసుల నుంచి రక్షించే ప్రయత్నాలు ఏమైనా జరగొచ్చన్న అనుమానాలూ రాష్ట్రం నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో ఏపీ 'చీఫ్'లు ఇద్దరూ సుదీర్ఘ భేటీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఎన్నికల హింస: 85మందిపై హిస్టరీ షీట్

ఎన్నికల ముందు, తర్వాత చోటుచేసుకున్న అల్లర్లలో 85 మందిపై హిస్టరీ షీట్ తెరిచినట్టు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈమేరకు ప్రకటన విడుదల చేస్తూ.. ముగ్గురు నిందితులపై పీడీ యాక్ట్, మరో ఇద్దరని బహిష్కరణకు సిఫార్సు చేశామన్నారు. ఎన్నికల ముందు రోజు నమోదైన కేసుల్లో 1,522 మంది నిందితులను గుర్తించామన్నారు. ఎన్నికల రోజు నమోదైన కేసుల్లో 2,790 మందిని, అనంతరం నమోదైన కేసుల్లో 356 మందిని గుర్తించామని ప్రకటనలో పేర్కొన్నారు. నిందితుల్లో కొందరిని అరెస్టు చేశామని, మరి కొందరికి 41ఏ నోటీసులిచ్చామని డీజీపీ స్పష్టం చేశారు.

# చంద్రబాబు విదేశీ పర్యటనపై సాక్షిలో తప్పుడు రాతలు

## మండిపడ్డ టీడీపీ నేత ఆనందబాబు

- జగన్‌రెడ్డిలా ఆయనపై కోర్టు ఆంక్షలు లేవు
- సీబీఐ,ఈడీ కేసులున్న జగన్‌రెడ్డి విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలి
- సాక్షి మీడియాలో అడ్డగోలు అబద్ధాలతో బురద జల్లుతారా
- జగన్ చీకటి వ్యవహారాలు చంద్రబాబుకు అంటగట్టి విషప్రచారం
- తప్పుడు రాతలు రాసిన వారందరూ ఊచలు లెక్కపెడతారు
- టీడీపీ అధికారంలోకి రావడం నూటికి 1000 శాతం ఖాయం



అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు విదేశీ పర్యటనపై అవినీతి పత్రిక సాక్షిలో తప్పుడు రాతలతో విషప్రచారం చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనందబాబు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌రెడ్డి చీకటి వ్యవహా రాలన్నీ చంద్రబాబుకు అంటగట్టి సాక్షి పత్రిక, సాక్షి టీవీలో నిస్సిగ్గుగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నా రని విమర్శించారు.చంద్రబాబు ఎక్కడికి వెళ్లేది వీళ్లకు చెప్పి వెళ్లాలా.అది వీళ్లకు అవసరమా. భద్రతా కారణాల దృష్ట్యా అన్నివిషయాలు బటయకు చెప్పరు.పనికి మాలిన మాఫియా బ్యాచ్ వైసీపీకి, సాక్షికి చెప్పాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని ఆనందబాబు స్పష్టం చేశారు.

### చంద్రబాబుకు అనుమతి అవసరం లేదు

జగన్‌రెడ్డిలా చంద్రబాబుపై కోర్టు ఆంక్షలు ఉన్నాయా? జగన్‌రెడ్డి విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలి. జగన్‌రెడ్డి ఆస్తులను ఈడీ జప్తు చేసింది. పాస్ పోర్టును సీజ్ చేసింది. జగన్‌రెడ్డిపై 13 సీబీఐ ఛార్జ్‌షీట్లు ఉన్నాయి. చంద్రబాబు బయటకు వెళ్లాలంటే ఎక్కడా అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. చంద్రబాబు ప్రతిసంవత్సరం విదేశీ పర్యటనలకు వెళ్తారు.. అదేవిధంగా ఈ సంవత్సరం వెళ్లారు. జగనన్‌రెడ్డి లండన్ వెళ్తున్నానని చెప్పాడు.. కానీ అయన విమానం ఎక్కడ ల్యాండ్ అయిందో చెప్పాలి. దానికి జగన్ రెడ్డే వివరణ ఇచ్చుకోవాల్సి ఉంటుంది. పత్రిక, టీవీ ఛానల్ ఉంది కదా అని చంద్రబాబుపై అడ్డగోలు రాతలు రాయించి బురద చల్లేందుకు చూస్తున్నారు. జగన్ రెడ్డి దగ్గర ఉన్నట్లు లక్షల కోట్ల రూపాయల నల్లధనం చంద్రబాబు వద్ద లేదు. జగన్ రెడ్డి పెట్టించిన పనికిమాలిన కేసుల్లో ఒక్క రూపాయి అవినీతి కూడా నిరూపణ కాలేదు. చంద్రబాబు మచ్చలేని చంద్రుడు. చంద్రబాబుకు ఏ అవినీతి మరక అంటదు... అంటించలేరు. జగన్ దగ్గర ఉన్న తాబేదారులైన అధికారులతో చంద్రబాబును జైలుకు పంపి శునకానందం పొందారు. అంతకు మించి ఆయనను ఏమీ చేయలేరని ఆనందబాబు అన్నారు.

### లండన్ ఎందుకు పారిపోయాడో చెప్పాలి

తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి రూ. 43 వేల కోట్లు దోచుకున్నాడు. సూట్‌కేస్ కంపెనీలు, షెల్ కంపెనీలు అనే పదాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసింది జగన్ రెడ్డే. అతడు పెద్ద ఆర్థిక ఉగ్రవాది, ఆర్థిక నేరస్తుడు.. అందుకే 16 నెలలు జైల్లో ఉన్నాడు. జగన్ రెడ్డి లండన్ ఎందుకు పారిపోయాడో చెప్పాలి. ఎన్నికల తరువాత టీడీపీ నేతలు మాట్లాడటం లేదనడానికి సిగ్గుండాలి. పోలింగ్ తరువాత తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నది వైసీపీ నేతలే. జగన్ రెడ్డి నుండి కిందిస్థాయి నాయకుల వరకు పత్తాలేకుండా పోయారు. కౌంటింగ్ ఏజెంట్లుగా ఎవరూ ముందుకు రారనే ఆలోచనతో పనికిమాలిన మంత్రులు కొందరు మాట్లాడుతున్నారు తప్పించి, నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థుల్లో ఎవరికీ గెలుస్తామనే నమ్మకం లేదని ఆనందబాబు ఎద్దేవా చేశారు.

### టీడీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరు

జగన్‌రెడ్డి చేస్తున్న తప్పిదాలు, పోలింగ్ తరువాత జరిగిన హింసపై సీఈసీకి లేఖలు రాశాం. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అడ్డగోలుగా తాబేదారులకు బిల్లులు చెల్లించాలని చూస్తే దానిపై గవర్నర్‌కు మా అధినేత లేఖ రాయటంతో దానికి అడ్డుకట్టపడింది. వైసీపీ నేతలు ఎన్నికల తరువాత నోరు తెరవలేదు. అందరూ పారిపోతున్నారు. ప్రజలు సైకో ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలనే సంకల్పంతో భారీగా ఓట్లు వేయడానికి తరలివచ్చారు. పేపర్, ఛానల్ ఉందని ఇష్టం వచ్చినట్లు రాస్తే తప్పకుండా రాబోయే రోజుల్లో శిక్ష పడుతుంది. తప్పుడు రాతలు రాసిన వారందరూ కటకటాలు లెక్క పెట్టాల్సిందే. అబద్ధాలతో అందరిని నమ్మించాలనుకుంటే అది పిచ్చి భ్రమే అవుతుంది. ఒకే అబద్ధాన్ని పది సార్లు రాసి నమ్మించాలనుకుంటే అది మూర్ఖత్వం అవుతుంది. అది తిరిగి మీ మెడకే చుట్టుకుంటుంది. టీడీపీ కూటమి నూటికి 1000 శాతం అధికారంలోకి రాబోతుంది. దీన్ని ఎవరూ ఆపలేరని ఆనందబాబు ఉద్ఘాటించారు.

# జగన్ కోసం తప్పులు చేస్తే బలయ్యేది అధికారులే

## గతంలో ఎంతోమంది జైలుపాలయ్యారన్న టీడీపీ నేత బొండా ఉమా

- సిట్ నివేదికను డీజీపీ వెంటనే బయట పెట్టాలి
- టీడీపీ నేతలపై దాడి చేసిన వారిపై చర్యలేవీ?
- రక్తపాతం సృష్టించిన పెద్దిరెడ్డి, పిన్నెల్లి సోదరులు, భూమన, గోపిరెడ్డి, చెవిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి
- అధికారులు, వైసీపీ నేతల కాల్‌డేటాను బయటకు తీస్తే కుట్రదారులెవరో తేలుతుంది
- బాంబులు, వేట కొడవళ్లు దొరికినా కేసులు పెట్టరా?
- కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలి



అమరావతి(చైతన్యరథం): జగన్ రెడ్డిని నమ్ముకున్న అధికారులెవరూ బాగుపడినట్లు చరిత్రలో లేదని, అధికారుల్ని వాడుకోవడం, వారి జీవితాలు నాశనమై పోయిన తరుణంలో వదిలి పారిపోవడం జగన్‌రెడ్డికి అలవాటేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. జగన్ రెడ్డి కోసం చట్టాన్ని అతిక్రమిస్తే అధికారులు జైలుపాలు కావడం ఖాయమన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం బొండా విలేకరులతో మాట్లాడుతూ తండ్రి అధికారంలో ఉన్నప్పుడు తన అవినీతి సంపాదన కోసం అధికారులతో ఇష్టానుసారంగా అడ్డదారులు తొక్కించిన జగన్‌రెడ్డి.. చివరికి వారిని జైలుపాలు చేశారన్నారు. ఆ అధికారుల సర్వీసు రికార్డుల్లో బ్లాక్ మార్క్ పడింది. సివిల్స్‌లో టాపర్‌గా నిలిచిన ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి చీఫ్ సెక్రటరీ కాకపోవడానికి జగన్‌రెడ్డి కేసులే కారణం. జగన్‌రెడ్డి సీఎం అయ్యాక మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యాన్ని ఎలా అవమానించారో చూశాం. డీజీపీగా జగన్‌రెడ్డి అడుగులకు మడుగులొత్తిన గౌతం సవాంగ్ పరిస్థితి ఏంటో అంతా చూశారు. అయినా.. కొంత మంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు జగన్‌రెడ్డి చెప్పినట్లు ఆడి, చట్టాలను తుంగలో తొక్కి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేశారని బొండా దుయ్యబట్టారు.

### వైసీపీ కుట్రలకు అధికారులు బలి

కొంత మంది అధికారులు తాత్కాలిక లబ్ధి కోసం జగన్ రెడ్డి లాంటి ప్రజాస్వామ్య ఘాతకుడికి అండగా నిలిచారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించేలా చేసిన జగన్‌రెడ్డి లండన్ పారిపోయాడు. అంతా తానై వ్యవహరించిన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఎక్కడున్నాడో తెలియదు. మాజీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎంఓ అధికారి ధనుంజయ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు పరారైపోయారు. కానీ,ఇక్కడే ఉండి సర్వీసు కొనసాగిస్తున్న అధికారులు మాత్రం బలవుతున్నారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,తిరుపతిలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అనంతపురంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాచర్లలో పిన్నెల్లి సోదరులు, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దాడుల్ని ప్రోత్సహించారు. డీఎస్పీ చైతన్య, ఎస్పీ రిషాంత్ రెడ్డి లాంటి అధికారులు వైసీపీ నేతల మాటలు విని ప్రజల్ని హింసించారని బొండా ఆగ్రహం వ్యక్తం చేశారు.

పల్నాడు కలెక్టర్ శివశంకర్, పల్నాడు ఎస్పీ బిందు మాధవ్, అనంతపురం ఎస్పీ అమిత్ బర్దర్, తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్, తిరుపతి డీఎస్పీ సురేందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కె. రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ భాస్కర్‌రెడ్డి, అలిపిరి ఇన్‌స్పెక్టర్ రామచంద్రారెడ్డి, పల్నాడు జిల్లాలో గురజాల డీఎస్పీ పల్లం రాజు, నరసరావుపేట డీఎస్పీ వి.ఎస్.ఎన్.వర్మ, ఎస్పీ ఇన్‌స్పెక్టర్లు ప్రభాకర్‌రావు, బాలనాగిరెడ్డి, కారంపూడి ఎస్సై రామాంజనేయులు, నాగార్జున సాగర్ ఎస్సై డి.వి.కొండారెడ్డి, అనంతపురంలో తాడిపత్రి డీఎస్పీ గంగయ్య, తాడిపత్రి ఇన్‌స్పెక్టర్ మురళీ కృష్ణపై ఎన్నికల సంఘం వేటు వేసింది. వైసీపీ నేతలు ఆడుతున్న కుట్రల రాజకీయంలో అధికారులు, పోలీసు సిబ్బంది బలైపోవడం బాధాకరమని బొండా అన్నారు.

### కాల్‌డేటా బయట పెట్టాలి

పోలీసులు,ఇతర ఉన్నతాధికారుల సర్వీసును కొంత మంది రాజకీయ కీచకులు నాశనం చేస్తుంటే పోలీసు అధికారుల సంఘం ఏమయింది? ఈ అరాచకాలకు జగన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, కొల్లి రఘురామిరెడ్డి, సీతారామాంజనేయులే కారణం. ఎన్నికలకు ముందు వీరంతా రాష్ట్రంలోని పోలీసు ఉన్నతాధికారులతో కాన్ఫరెన్స్ కాల్ మాట్లాడి వైసీపీకి సహకరించాలంటూ సూచించారు. దీనిపై తక్షణమే సిట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వీరి కాల్‌డేటా బయట పెట్టాలి. అల్లర్లు సృష్టించి దొడ్డి దారిన గెలిచేందుకు పథకం రూపొందించి, వారి అరాచక రాజకీయ క్రీడలో పోలీసు అధికారుల్ని, వారి జీవితాలను బలిచ్చారని బొండా తప్పుబట్టారు.

### మారణాయుధాలు దొరికినా కేసులేవీ?

వందలాది పెట్రోల్ బాంబులు, వేట కొడవళ్లు, ఇతర మారణాయుధాలు వైసీపీ నేతల ఇళ్లల్లో దొరికినా ఎందుకు కఠినమైన సెక్షన్ల కింద కేసులు పెట్టలేదు? కేసుల్ని నీరుగార్చే కుట్రలో కూడా అధికారుల్ని వైసీపీ నాయకులు ప్రభావితం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న ఘటనలన్నీ వైసీపీ నేతల ప్రోత్సాహంతో, వైసీపీ నేతలు వెనకుండి నడిపించినవే. దీనికి అధికారులు, పోలీసులు సహకరించి వారి సర్వీసుని నాశనం చేసుకున్నారు. తక్షణమే ఎన్నికల అనంతర హింసకు సంబంధించిన ఘటనల్లో పాత్రదారులతో పాటు సూత్రధారులపైనా విచారణ జరిపించాలి. రాష్ట్ర పోలీసు అధికారులతో కాకుండా కేంద్ర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు జరిపించాలని బొండా డిమాండ్ చేశారు.

### పిన్నెల్లి సోదరులను ఎందుకు అరెస్ట్ చేయడంలేదు

వైసీపీకి అధికారం శాశ్వతం అన్నట్లు అధికారులు పనులు చేశారు. టీడీపీ హెచ్చరికలను పట్టించుకోకుండా నేడు మూల్యం చెల్లించుకుంటున్నారు. డీజీపీ ప్రెస్‌మీట్ పెట్టి సిట్ నివేదికను బహిరంగంగా చెప్పాలి. గొడవకు కారకులైన పిన్నెల్లి సోదరులను ఎందుకు అరెస్ట్ చేయడంలేదో డీజీపీ చెప్పాలి. ఆనాడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మా అభ్యర్థులు నామినేషన్ వేయకుండా అడ్డుకుంటున్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే నా మీద హత్యాయత్నం చేసి, తిరిగి నామీదే కేసు పెట్టారు. పిన్నెల్లి అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పేందుకు నా కేసే ఉదాహరణ. కేసు విచారణ కోసం కోర్టుకు వెళితే చంపేసేందుకు పిన్నెల్లి ముఠా ప్రయత్నించింది. పోలింగ్ అనంతరం సస్పెండ్ అయిన పల్నాడు ఎస్పీ బిందుమాధవ్ అంతకు ముందు పట్టుకున్న బాంబులు, వేట కొడవళ్లు, డీజీపీకి కనిపించలేదా? పల్నాడులో జరిగిన దౌర్జన్యాలు మీడియా చూపించినా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు. వైసీపీ నేతల కనుసన్నల్లో ఇంత అరాచకం జరుగుతుంటే.. ఎలక్షన్ కమిషన్ చెప్పేవరకు చర్యలు తీసుకోకపోవడం దారుణం. టీడీపీ నేతల ఇళ్లు, కార్యాలయాలపై దాడులు చేసినా.. టీడీపీ నేతలను వెంటబడి కొట్టినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. పోలీసు వ్యవస్థను జగన్‌రెడ్డి నాశనం చేశాడు. రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నారు. అరాచకం సృష్టించిన నేతలను, సహకరించిన అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలి. ఉక్కు పాదం మోపి కటకటాల్లోకి పంపాలని బొండా డిమాండ్ చేశారు.

# ఆరోగ్యశ్రీకి అనారోగ్యం!

- సేవలు అందించలేమన్న ఏపీ స్పెషాల్టీ ఆస్పత్రులు
- నేటినుంచి ఆరోగ్యశ్రీ కేసుల నిలిపివేత
- ఆగస్టు నుంచీ బకాయిలు రూ.1500 కోట్లు
- సర్కారు చెల్లించింది రూ.50 కోట్లు మాత్రమే
- ఆస్పత్రుల నిర్వహణ కష్టమవుతోంది: బుసిరెడ్డి
- జగన్ ప్రచార పిచ్చికి వైద్యశాఖ బలి
- పేదల వైద్యంపై జగన్నాటకం
- మా ఆరోగ్యాలు ఏమవ్వాలంటూ జనం గగ్గోలు...




అమరావతి (చైతన్య రథం): సీఎం జగన్ నవరత్నాల్లో ప్రధానమైన ఆరోగ్యశ్రీ మళ్లీ అనారోగ్యం బారిన పడింది. గొప్పలు చెప్పుకునే జగన్ సర్కారు, నెట్వర్క్ ఆస్పత్రులకు బిల్లులు విదిల్చడంలో తల బొప్పి కట్టిస్తుండటంతో.. చిర్రెత్తిన ఏపీ స్పెషాల్టీ ఆస్పత్రుల సంఘం వైద్య సేవలు అందించలేమంటూ అల్టిమేటం ఇచ్చింది. రాష్ట్రంలో నేటి (మే 22) నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వానికి స్పెషాల్టీ ఆస్పత్రుల సంఘం తెగేసి చెప్పేసింది. ఈమేరకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో లక్ష్మీ షాకు రాసిన లేఖలో పెండింగ్ బిల్లులు బకాయిలను ప్రస్తావించింది. గతేడాది ఆగస్టు నుంచి ఉన్న రూ.1,500 కోట్ల పెండింగ్ బిల్లులు తక్షణం చెల్లించాలన్నది అసోసియేషన్ డిమాండ్. సుదీర్ఘ కాలంగా బిల్లులు పెండింగులో ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని స్పెషాల్టీ ఆస్పత్రుల సంఘం లేఖలో స్పష్టం చేసింది. భారీగా బకాయిలు పేరుకుపోతున్నా.. లేఖలు రాసినప్పుడల్లా ఎంతోకొంత విదల్చడం తప్ప,నిధుల విడుదల జాప్యం జరుగుతోందన్న ఆవేదన స్పెషాల్టీ ఆస్పత్రుల సంఘం వ్యక్తం చేసింది. రూ.1,500 కోట్ల పెండింగ్ బిల్లులకు ఇప్పటివరకు కేవలం రూ.50కోట్లు మాత్రమే చెల్లింపులు చేశారని లేఖలో ప్రస్తావించటంతో.. జగన్ సర్కారు డొల్లతనం మరోసారి బయటపడింది.

## నిర్వహణ కష్టమవుతోంది..

ఆరోగ్యశ్రీ చికిత్సలకు సంబంధించి బిల్లులు గత 6 నెలలుగా బకాయిలు పడటంతో ఆసుపత్రుల నిర్వహణ ఇబ్బందిగా మారిందని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బుసిరెడ్డి నరేంద్రరెడ్డి వ్యాఖ్యానించారు. బిల్లుల చెల్లింపుపై పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా.. ప్రభుత్వం నుంచి స్పందనలేని కారణంగానే కొన్ని సంఘాలు నోటీసులు ఇచ్చాయన్నారు. మందులు, వైద్య ఉపకరణాలు పంపిణీ చేసినవారి నుంచి ఆసుపత్రి యాజమాన్యాలపై ఒత్తిడి పెరుగుతోందని వాపోయారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాల నిధులతో పోలిస్తే ఆరోగ్యశ్రీ బకాయిలు చాలా తక్కువని.. కానీ, ఆరోగ్యశ్రీ బటన్ నొక్కడంలో ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తుందో అర్థంకావడం లేదని నరేంద్రరెడ్డి వ్యాఖ్యానించారు.

## అస్వస్థతతో నడుస్తున్న ఆరోగ్యశ్రీ..

నిజానికి ఆరోగ్యశ్రీ చాలాకాలంగా అస్వస్థతతోనే నడుస్తోంది. ఎన్నికల సమయంలో.. ఆరోగ్యశ్రీ పథకం అద్భుతమని, ఉచిత వైద్యాన్ని రూ.25 లక్షలకు విస్తరించామని డబ్బాలు కొట్టిన జగన్రెడ్డి, నెట్వర్క్ ఆస్పత్రులకు కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు పెట్టి.. పేదల ఆరోగ్య విపత్తుకు దారితీశారు. ప్రాణాపాయ స్థితిలో ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందనప్పుడు ప్యాకేజీ రూ.25 లక్షలు పెంచితే ఏంటి? కోటికి పెంచితే ఏంటి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆరోగ్యశ్రీ కింద ఉచిత సేవలు అందకపోతే పేదల ఆరోగ్యం ఏమైపోవాలన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఐదేళ్లు ఊకదంపుడు ఉపన్యాసాలతో పబ్బం గడిపిన సీఎం జగన్.. పథకాన్ని చాలాకాలం క్రితమే అనారోగ్యం పాల్జేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా 1.4 కోట్ల కుటుంబాలకు పైగా వైద్యసేవలు అందిస్తున్నామన్న జగన్ మాటలు నిజమే అయితే.. నెట్వర్క్ ఆస్పత్రులకు బిల్లులు నిలిపేసి పేదలను వైద్యానికి ఎలా దూరం చేస్తారని ప్రశ్నిస్తున్నారు. సర్కారు మాటలకు, ఆరోగ్యశ్రీ సేవలకూ పొంతనే లేదన్న విషయం ఇక్కడే అర్థమవుతోంది. ఇక జగన్ సర్కారు, ప్రభుత్వోద్యోగులనూ పట్టించుకున్న పాపాన పోలేదు. చేతిలో బీమా కార్డువున్నా ఆస్పత్రిలో వైద్య సేవలకు ధీమా దక్కడం లేదు. జగన్ మాటల్లో ఆరోగ్యశ్రీ తప్పా.. సేవల్లో రాష్ట్ర ప్రజలను అనారోగ్య పీడితులుగానే వదిలేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలో చికిత్స చేసే వ్యాధుల సంఖ్య పెంచామని, ఖర్చు చేసే డబ్బు పరిధినీ విస్తరించామని అనేక సందర్భాల్లో ప్రకటించుకున్నారు. దేశంలోని ప్రధాన నగరాల్లో ఎక్కడికెళ్లినా ఉచిత చికిత్స దొరుకుతుందని ఊదరగొట్టారు. గ్రీన్ ఛానెల్ ద్వారా ట్రస్టు కార్యకలాపాలకు నిధుల కొరత రాకుండా ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్నామనీ బాకాలు ఊదారు. వాస్తవం అందుకు విరుద్ధం అన్నది ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రుల సంఘాలు బకాయిల నోటీసులు ఇచ్చినపుడే బయటపడుతుంది. ఆరోగ్యశ్రీ ట్రస్టు ఆర్థిక సంక్షోభంలో కూరుకుందని చెప్పడానికి.. గతేడాది ఆగస్టు నుంచి ఏపీ స్పెషాల్టీ ఆస్పత్రులకు రూ.1500 కోట్ల బకాయిలు పెండింగ్ పెట్టడాన్ని ప్రస్తావించొచ్చు. ట్రస్టుకు నెలనెలా రూ.300 చెల్లించే ప్రభుత్వోద్యోగులకూ వైద్యం అందడంలేదన్న విమర్శలు లేకపోలేదు. దీంతో, సొంతంగా ఖర్చులు భరించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇంకోవైపు శస్త్రచికిత్సలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు చాలడంలేదని ప్రైవేటు ఆస్పత్రులు గగ్గోలు పెడుతున్నా పట్టింపే లేదు. సేవలు నిలిపేస్తామని ఆసుపత్రులు అల్టిమేటం ఇవ్వడం, చివరి నిమిషంలో సర్కారు ఎంతోకొంత సర్దుబాటు చేయడం.... ఐదేళ్లుగా అనవాయితీగా మారిందంటే పరిస్థితిని అంచనా వేయొచ్చు. అత్యవసరంగా, ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లిన రోగులకు ఆరోగ్యశ్రీ కింద తక్షణమే చికిత్స అందడం లేదన్నది రోగుల నుంచి వినిపిస్తోన్న వాదన. రోగుల వివరాలను ట్రస్టుకు పంపడం.. అక్కడి నుంచి ప్రీ-ఆథరైజేషన్ వచ్చే వరకు వేచి చూడటం.. అప్పటివరకు చేసిన చికిత్సకు ఫీజులు రోగి భరించాల్సి రావడం.. ఇదీ ఆరోగ్యశ్రీ నడుస్తున్న చరిత్ర!

## కాగ్ హెచ్చరించినా బేఖాతర్

నెట్వర్క్ ఆస్పత్రులకు చెల్లించాల్సిన బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించకుంటే... దాని ప్రభావం రోగులకు అందించే వైద్యంపై పడుతుందని కాగ్ చాలాసార్లే హెచ్చరించినా.. జగన్ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. క్లెయిమ్ పంపిన 60 రోజుల్లో జరగాల్సిన చెల్లింపులకు కొన్నిసార్లు ఏడాది సమయం పట్టిన సందర్భాలూ ఉన్నాయి. ఆసుపత్రుల్లో అందిన చికిత్సలపై థర్డ్ పార్టీ ద్వారా క్లినికల్, మెడికల్, డెత్ ఆడిట్లు చేయించడం లేదని కాగ్ వెల్లడించడం గమనార్హం.

## అస్మదీయులకే బిల్లులు....

పేదల పక్షపాతినని ఐదేళ్లుగా చెప్పుకుంటూ వచ్చిన సీఎం జగన్.. ఐదేళ్లుగా పేదలను దగా చేస్తూనే వచ్చారు. పదవీకాలం పూర్తై దిగిపోతున్న సందర్భంలోనూ అస్మదీయ కాంట్రాక్ట్ పెత్తందారులకు నిధులు విడుదల చేశారే తప్ప.. పేదలకు వైద్యం ఆపేస్తామని నెట్వర్క్ ఆస్పత్రులు హెచ్చరిస్తున్నా బకాయిలు మాత్రం క్లియర్ చేయలేదు. పేదల పక్షపాతినని చెప్పుకునే జగన్‌కు -పేదల ఆరోగ్యం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో దీన్నిబట్టీ అర్థం చేసుకోవచ్చు.

### జగన్ ప్రచార పిచ్చికి వైద్యశాఖ బలి

- జగన్‌రెడ్డి వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల నాడు-నేడు కింద ఆస్పత్రుల నిర్వహణ ఊసే లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవు. అంబులెన్స్‌లు సకాలంలో రాక బిడ్డల మృతదేహాలను భుజాలపై మోసుకెళ్తున్న బాధాకర దృశ్యాలు కళ్లముందే కనిపిస్తున్నాయి.
- ఆరోగ్య సురక్ష ప్రచారార్భాటానికే పరిమితమైంది.ఫ్యామిలీ డాక్టర్ పత్తాలేదు. సీఎంఆర్‌ఎఫ్‌ను అటకెక్కించారు. మెడికల్ సీట్లు అమ్ముకుని బడుగు, బలహీన వర్గాల వైద్య కల చిదిమేశారు.
- పీహెచ్‌సీలను నిర్వీర్యం చేశారు. గ్రామాల్లో కనీసం జ్వరం బిళ్లలు కూడా దొరకని పరిస్థితి. జిల్లా ఆస్పత్రి మొదలు ఏరియా ఆస్పత్రి వరకూ వైద్యులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఇపుడు ఆరోగ్యశ్రీనీ కోమాలోకి నెట్టేశారు.
- ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పన, మందులు, పరీక్షల నిర్వహణకు 15వ ఆర్థిక సంఘం 2023-24 కింద రూ.514 కోట్లు నిధులివ్వగా జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం రూ.25 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకుంది.
- ఆరోగ్యశ్రీ కింద చేసే చికిత్సలకు కేంద్రం ఆయుష్మాన్ భారత్‌కింద నిధులిస్తున్నప్పటికీ పథకాలపై ఎక్కడా కేంద్రం లోగో, ప్రధాని బొమ్మా వేయకుండా కేవలం జగన్ ఫోటోలే వేస్తున్నారు.
- జగన్ ప్రచారపిచ్చిపై ఆగ్రహించిన కేంద్రం ప్రాయోజిత పథకాల కింద వైద్యఆరోగ్య శాఖకు రావాల్సిన రూ.1500 కోట్లు నిలిపేస్తామని హెచ్చరించినా పట్టించుకోక పోవడం పేదల వైద్యం జగన్‌రెడ్డి చిత్తశుద్ధిని తెలియజేస్తోంది.

నెట్వర్క్ ఆస్పత్రుల్లో ముందుగా ఎంత పిండాలో అంతా పిండేసిన తరువాతే.. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యసేవ అందిస్తున్నారన్న అభియోగాలు లేకపోలేదు. ఆస్పత్రిలో చేరిన రోగి ఆరోగ్యశ్రీ పథకం కింద శస్త్రచికిత్స చేయించుకుంటే.. అంతకుముందు జరిగిన వ్యాధి నిర్ధారణ పరీక్షలకు ఫీజు వసూలు చేయకూడదు. దీనికి భిన్నంగా చాలా

## జబ్బు చెప్పాలంటే డబ్బు కట్టాలి!

నెట్వర్క్ ఆస్పత్రుల్లో కనీసం రూ.10 వేల విలువైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి.. వారం తరువాత మాత్రమే ఆరోగ్యశ్రీ కింద చేర్చుకున్నట్లు రికార్డులు తయారు చేస్తున్నారు. శస్త్రచికిత్సల తరువాతా.. రోగి పరిస్థితి తెలుసుకోవడానికన్నట్టు పరీక్షలు నిర్వహించి సొమ్ము చేసుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందిన ఆరు నెలల నుంచి ఏడాది వరకు వైద్యసేవలు ఉచితంగా పొందే అవకాశమున్నా.. అవగాహన లేక చాలామంది నష్టపోతున్నారు. ఆస్పత్రులతో కుమ్మక్కవుతున్న అధికార్లు.. అవగాహన కల్పించకపోవడం వల్ల వచ్చే సమస్య ఇది.

## బీమా కార్డుకు ధీమా కరవు!

ప్రభుత్వోద్యోగుల జీతాల నుంచి ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కు వాటా చెల్లిస్తున్నా.. 'ఉద్యోగస్తుల ఆరోగ్య పథకం' కార్డులకు ప్రైవేట్ ఆస్పత్రుల్లో గౌరవం దక్కడం లేదు. ప్రతినెలా రూ.225, రూ.300 చొప్పున మొత్తం రూ.218 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు చెల్లిస్తున్నారు. దీనికి మ్యాచింగ్ గ్రాంటును కలిపి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కు నిధులు చెల్లించాలి. కాని, ఉద్యోగులు, కుటుంబీకులు, పెన్షనర్లు కలిపి 22 లక్షల మందికి 'ఉద్యోగస్తుల ఆరోగ్య పథకం' కింద సరైన సేవలు అందడం లేదు. అనారోగ్యానికి గురైన వారు బీమా కార్డులతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే... చికిత్సకు నిరాకరిస్తున్నారు. అందుక్కారణం ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడమే. దీంతో ఉద్యోగులు సొంత డబ్బుతో చికిత్స పొందుతున్నారు. రీయింబర్స్‌మెంట్ వస్తే వచ్చినట్టు.. లేదంటే లేనట్టు. ఒకవేళ వచ్చినా.. బిల్లులో 50శాతం కోత. అదీ ప్రభుత్వోద్యోగుల పరిస్థితి!

# హింసకు సూత్రధారులు ఆ ముగ్గురే

- సీఎస్ జవహర్ రెడ్డి, గత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ మాజీచీఫ్ సీతారామాంజనేయులు కనుసన్నల్లోనే దాడులు
- రాష్ట్రంలో ఎన్నికలకు ముందే 100 హింసాత్మక ఘటనలు
- మాచర్లలో గతంలో టీడీపీ కార్యకర్త గొంతుకోసి నడిరోడ్డుపై చంపారు
- ఎన్నికల్లో వైసీపీ నేతలు హింసకు పాల్పడుతున్నా పోలీసులు చోద్యం చూశారు
- సిట్ లోతుగా దర్యాప్తు చేసి కుట్రదారులను బయటపెట్టి జైలుకు పంపాలి
- కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతకు కేంద్ర బలగాలను నియమించాలి
- మాజీ ఎంపీ కనకమేడల డిమాండ్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో కొందరు పోలీసు అధికారులు మొదటినుంచీ జగన్‌రెడ్డి సేవలోనే తరిస్తున్నారని టీడీపీ నాయకుడు, మాజీఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు. ఎన్నికలకు ముందే రాష్ట్రంలో 100కు పైగా హింసాత్మక ఘటనలు జరిగాయి..మాచర్లలో టీడీపీ కార్యకర్త గొంతు కోసి నడిరోడ్డుపై చంపినా పోలీసులు పట్టించుకోలేదు. రెండేళ్లుగా మాచర్లలో వైసీపీ నేతలు హింసాకాండకు పాల్పడుతున్నా పోలీసులు చూసీచూడనట్లు వదిలేశారు. తప్పనిసరిగా కేసులు నమోదు చేయాల్సి వస్తే నామమాత్రపు కేసులుపెట్టారు. సీఎస్ జవహర్‌రెడ్డి, అప్పటి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు కనుసన్నల్లోనే ఈ దాడులు జరిగాయి. చివరికి పోలింగ్ రోజు, ఆ తరువాత వైసీపీ నేతలు హింసకు పాల్పడుతున్నా పోలీసులు కళ్లుమూసుకున్నారు. హింసను అడ్డుకోలేదు, బాధ్యులైన వైసీపీ నేతలపై కేసులు పెట్టలేదు. సిట్ లోతుగా దర్యాప్తు చేసి అసలు కుట్రదారులను బయటపెట్టాలని కనకమేడల డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో కనకమేడల మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన హింసపై సిట్ నామమాత్రంగా కాకుండా లోతుగా దర్యాప్తు చేసి అసలు కుట్రదారులను బయటపెట్టి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అరాచకాన్ని ముందే గుర్తించిన ఎన్నికల కమిషన్ కొందరు అధికారులను బదిలీ చేసింది. లేదంటే ఎన్నికలు సజావుగా జరిగేవి కావు. అధికార వైసీపీతో కొంత మంది పోలీసు అధికారులు లాలూచీ పడ్డారు. దాని ఫలితమే రాష్ట్రంలో జరిగిన హింస. హింసకు కుట్ర పన్ని, అమలయ్యేలా చేసింది మాత్రం సీఎస్, మాజీ డీజీపీ. ఎన్నికల ముందు పలువురు పోలీసుల అధికారులను ఎన్నికల కమిషన్ బదిలీ చేసినా జగన్ సేవలో తరిస్తున్న కొందరు అధికారుల్లో మాత్రం మార్పురాలేదని కనకమేడల అన్నారు.

## కుట్ర ప్రకారమే..

ప్రధాని, కేంద్ర హోంమంత్రి రాష్ట్రంలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని వైసీపీ ప్రభుత్వ అవినీతిని ఎండగడితే ప్రజల నుండి అనూహ్యమైన స్పందన వచ్చింది. జగన్ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉండటంతో ఎన్నికల్లో గెలవలేమని గ్రహించిన వైసీపీ నేతలు పోలింగ్ అడ్డుకునేందుకు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. కుట్ర ప్రకారమే ఎన్నికలు సజావుగా జరగకుండా చేయాలని పథకం వేశారు. గతంలో స్థానిక ఎన్నికల్లో దౌర్జన్యాలు చేసి ఏ విధంగా ఏకపక్షం చేసుకున్నారో అదే విధంగా సార్వత్రిక ఎన్నికలను కూడా జరపాలని ప్లాన్ చేశారు. దీన్ని ఆచరణలో పెట్టడానికి చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, రాజేంద్రనాథ్ రెడ్డిలాంటి అధికారులను వైసీపీ నేతలు వాడుకున్నారు. ఎన్నికల కమిషన్ దీన్ని కనిపెట్టి కొందరు అధికారులను బదిలీ చేసింది.. వారిని బదిలీ చేయకుంటే ఎన్నికలు సజావుగా జరిగేవి కావు.పోలింగ్ సాఫీగా జరుగుతుంటే తట్టుకోలేని వైసీపీ నేతలు ఫ్రస్టేషన్‌లో దాడులకు తెగబడ్డారు. మాచర్లలో మారణాయుధాలతో విధ్వంసం సృష్టించారు. దాన్ని నివారించడానికి పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైసీపీ నేతలు మారణాయుధాలతో కవాతు చేసిన వీడియోలు ఉన్నా పోలీసులు పట్టించు కోలేదు. అందుకే ఎన్నికలు జరిగిన తరువాత కూడా వైసీపీ నేతలు రక్తపాతం సృష్టించారు. తిరుపతిలో చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై దాడి చేసి చంపాలని ప్రయత్నించారు. రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ లోతుగా విచారణ జరిపి. ప్రత్యక్షంగా దాడుల్లో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలి. దాడులు జరిగినప్పుడు ఆత్మరక్షణకు ప్రయత్నించిన వారిని కూడా ముద్దాయిలుగా చిత్రీకరించడం దారుణమని కనకమేడల తప్పుబట్టారు.

## కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలి

దాడులు జరగడానికి కారకులు, ప్రేరేపించిన వ్యక్తులు ఎవరో సిట్ దర్యాప్తులో బయటకు లాగాలి. ఇందులో సిట్ అధికారుల కన్నా పై అధికారుల ప్రమేయం ఉంటే కేంద్రసంస్థలతో దర్యాప్తు చేయించాలి. దాడులకు ఉన్నతాధికారుల సహకారం ఉంది.. ఈసీ బదిలీ చేసిన అధికారుల కాల్ రికార్డులను తనిఖీ చేయాలి. చీఫ్ సెక్రటరీ, గత డీజీపీ, ఇంటెలిజెన్స్ అధికారుల కాల్ డేటాను కూడా బయటకు తీసి రాజకీయ నాయకుల పన్నాగాన్ని వెలికి తీయాలి. దాడుల కుట్రలో భాగస్వామ్యం ఉన్న అందరినీ అరెస్ట్ చేయాలని కనకమేడల డిమాండ్ చేశారు. కేంద్ర ఏజెన్సీలతో రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై విచారణ జరిపించాలి. బాధ్యులను వెంటనే కౌంటింగ్ విధుల నుండి తొలగించాలి. కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. హింసాత్మక ఘటలను సహకరించిన అధికారులను కౌంటింగ్ కేంద్రాలకు దూరంగా ఉంచాలి. కౌంటింగ్ కేంద్రాలకు కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలి. హింసా రాజకీయం, రౌడీయిజం విలయతాండవం చేస్తుంటే పోలీసులు పట్టనట్లు వ్యవహరించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేసిన వారి మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు పెట్టాలి. పోలీసుల కస్టడీలో ఉన్న వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు పారిపోతే పోలీసులు చర్యలు తీసుకోలేదు. దీనికి సహకరించింది ఎవరు? దీని వెనుక ఉన్న అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కనకమేడల డిమాండ్ చేశారు.

---

### అనంతపురం జిల్లాలో
## ఎన్ఐఏ సోదాలు
### సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అరెస్ట్

రాయదుర్గం: అనంతపురం జిల్లా రాయదుర్గంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సోయేల్‌ను ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు. ఉగ్రవాదులతో అతడికి సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ అధికారులకు సమాచారం అందింది. రాయదుర్గం పట్టణంలోని ఆత్మకూరు వీధికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ గఫూర్‌కు ఇద్దరు కుమారులు. బెంగళూరులో నివాసముంటున్న వారిలో ఒకరైన సోయేల్‌కు ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు ఎన్ఐఏ గుర్తించడంతో అధికారులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా రాయదుర్గంలో మూడు రోజులుగా రెక్కీ నిర్వహించారు. ఎవరికీ అనుమానం రాకుండా మంగళవారం స్థానిక పోలీసులు సహకారంతో ఎన్ఐఏ అధికారులు వచ్చి గఫూర్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. సాయుధ దళాల సాయంతో సోయేల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని రాయదుర్గం పోలీస్ స్టేషనుకు తరలించి కేసు నమోదు చేసి విచారించారు. అనంతరం ఎన్ఐఏ అధికారులు ప్రత్యేక వాహనంలో కట్టుదిట్టమైన భద్రత మధ్య బెంగళూరు తరలించారు. సోయేల్‌ను అరెస్టు చేసినట్టు కుటుంబ సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందజేసినట్టు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఫోన్ ద్వారా సోయేల్ ఉగ్రవాదులతో మాట్లాడినట్టు ఆధారాలు లభించాయని సమాచారం.

---

# జగన్ కమీషన్ల కక్కుర్తితో ఆరోగ్యశ్రీ నిర్వీర్యం

- ఆసుపత్రులకు బకాయిలు, కాంట్రాక్టర్లకు రూ.15 వేల కోట్ల చెల్లింపులు
- ఆరోగ్యశ్రీ సేవలను నిలిపేసిన ప్రైవేట్ ఆసుపత్రులు
- కేంద్ర నిధులనూ దారి మళ్లించిన జగన్‌రెడ్డి
- మాజీ మంత్రి దేవినేని విమర్శలు



అమరావతి(చైతన్యరథం): కమీషన్ల కక్కుర్తితో జగన్‌రెడ్డి ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. అసమర్థ పాలనతో ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని జగన్ గాలికి వదిలేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు రూ.1500 కోట్లు చెల్లించకుండా.. దాదాపు రూ.15,000 కోట్లు కమీషన్ల కోసం తన అస్మదీయ కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడు. బకాయిలు చెల్లిందకపోవటంతో ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలు బుధవారం నుంచి నిలిపివేస్తామని ప్రకటించటం జగన్ పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలపై వైసీపీ ప్రభుత్వం స్పందించడంలేదు. దాదాపు 15 నెలలుగా ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఒప్పందం ప్రకారం 45 రోజుల్లో బిల్లులు చెల్లించాలి. బిల్లులు రాకపోవడంతో ఆరోగ్యశ్రీ సేవలను ఆసుపత్రులు నిలిపేస్తున్నాయి. బకాయిలు చెల్లించాలని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకుండా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారంటే పేదల ఆరోగ్యం పట్ల జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలిసిపోతోందని దేవినేని విమర్శించారు.

## విచ్చలవిడి దోపిడీ

గతంలో చంద్రబాబు పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేశారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద నిధుల్లో 45 శాతం రోగులకు ఆసుపత్రి ఖర్చులకు ఇచ్చేవాళ్లం, 35 శాతం సర్జరీలు చేసే డాక్టర్లకు ప్రోత్సాహకంగా ఇచ్చేవాళ్లం, 25 శాతం ఖాతాల్లో ఉంచి అవసరాలను బట్టి బోధన ఆసుపత్రులకు కేటాయించి పేదల ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు తీసుకున్నాం. గతంలో కోడికత్తి గాయానికి చికిత్స చేసిన డాక్టర్‌ను ఆసుపత్రి కమిటీలకు చైర్మన్‌గా పెట్టి పేదల ఆరోగ్యంతో జగన్‌కు ఆడుకున్నారు. అడ్మినిస్ట్రేషన్ ఆసుపత్రులు 13, మానిటరింగ్ ఆసుపత్రులు 16 అంటూ అర్థంపర్థం లేని విధానాలతో రూ.1000 కోట్లకు పైగా కొట్టేశారు. కోడికత్తి డాక్టర్ సిఫార్సు చేసిన ఆసుపత్రులకు ముఖ్యమంత్రి కార్యాలయం బిల్లులు క్లియర్ చేస్తే వాటిల్లో కూడా పర్సంటేజీలు, దోపిడీలకు పాల్పడ్డారు. నేడు కట్టే ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల్లో రూ.300 కోట్ల మేర కమీషన్లు దండుకున్నారు. కనీసం ఆ డబ్బులు కట్టినా నేడు ఆరోగ్యశ్రీ సేవలు ఆగేవి కావు. జగన్ రెడ్డి, ఆయన అనుచరుల దోపిడీకి అడ్డులేకుండా పోయింది. 104 సేవలను నీరుగార్చారు. 108 సేవలను గాలికొదిలేశారు. ఫ్యామిలీడాక్టర్, సురక్ష పేర్లు పెట్టుకుని సేవలు మాత్రం గాలికొదిలేశారని దేవినేని దుయ్యబట్టారు.

## ఆస్పత్రుల బకాయిలు చెల్లించాలి

ఓట్లు దండుకోవడానికి డాక్టర్లను వాడుకుని గ్రామాలకు పంపి ప్రచారం చేయించారు. అధికారంలోకి వచ్చాక వీటిపైన సమీక్షిస్తాం. తప్పకుండా చర్యలు ఉంటాయి. పర్సంటేజీల కోసం ముఖ్యమంత్రి కార్యాలయంలో ఎవరెవరు ఏం చేశారో అవి అన్నీ బయటకొస్తాయి. పీఎమ్జేవై కింద ఒక్కో కుటుంబానికి కేంద్రం నుండి వచ్చి రూ.5 లక్షలను ఏం చేశారో లెక్కల్లో కనిపించడంలేదు. వాటిని దారిమళ్లించారు. ఈ వాస్తవాలను బయటపెడతాం. వెంటనే చీఫ్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీలు స్పందించి ఆసుపత్రులకు కట్టాల్సిన బకాయిలను కట్టాలి. పేదల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని దేవినేని డిమాండ్ చేశారు.

## జోగి, అంబటి బుద్ధిలేని మాటలు

రాష్ట్రంలో రక్తపాతం సృష్టించి.. 10 రోజుల తరువాత బయటకు వచ్చిన వైసీపీ నేతలు జోగి రమేష్, అంబటి రాంబాబు బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారు. టీడీపీ నేతలపై నోరు పారేసుకుంటున్నారు. వైసీపీ నేతల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అరాచకాలకు కారకులైన వారిని వెంటనే సిట్ అధికారులు అరెస్ట్ చేయాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని దేవినేని కోరారు.

# తప్పు చేయకపోతే పిన్నెల్లి ఎందుకు పరారయ్యారు





- గృహనిర్బంధం నుంచి పారిపోతే చర్యలేవీ?
- ముందే అప్రమత్తం చేసినా స్పందించని యంత్రాంగం
- మాచర్ల హింసకు కారకుడు పిన్నెల్లే
- ధ్వజమెత్తిన టీడీపీ నేతలు బ్రహ్మారెడ్డి, శ్రీకృష్ణదేవరాయలు

గుంటూరు: ఎన్నికల్లో హింసను ప్రేరేపించేలా మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పదేపదే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు జూలకంటి బ్రహ్మారెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు విమర్శించారు. గుంటూరులో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. తొలుత మాచర్ల టీడీపీ అభ్యర్థి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో హింసపై ముందుగానే ఎన్నికల సంఘాన్ని అప్రమత్తం చేశామన్నారు. ఈసీతో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. ఈసీ కేవలం సమస్యాత్మక ప్రాంతాలను ప్రకటించి మౌనంగా ఉండిపోయింది. ఎన్నికల తర్వాత దాడులు చేస్తామని మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పలుమార్లు హెచ్చరించారు. పిన్నెల్లి వ్యాఖ్యలపై పోలీసులు చర్యలు తీసుకోలేదు. ఎన్నికల తరువాత హింస కారణంగా పిన్నెల్లి సోదరులను పోలీసులు గృహనిర్బంధం చేస్తే తప్పించుకుని హైదరాబాద్ పారిపోయారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడినా పిన్నెల్లిపై చర్యలు లేవు. గృహనిర్బంధం నుండి తప్పించుకున్న పిన్నెల్లిపై పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు నిత్యకృత్యమయ్యాయి. బడుగువర్గాలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను పిన్నెల్లి కబ్జా చేశారు. పోలింగ్ రోజున మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ మూకలు దాడులు చేశాయి. వైసీపీ దాడుల్లో 74 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు గాయపడ్డారు. దాడులు చేసింది కాకుండా పోలీసు అధికారులకు కులం అంటగట్టి మాట్లాడతారా? అధికారుల జాబితా పంపింది, నియమించింది మీ ప్రభుత్వమే కదా? నా ఇంటి వద్ద ఇద్దరు కానిస్టేబుళ్లను పెట్టి గృహనిర్బంధం చేశారు. చట్టాన్ని గౌరవించి నేను ఇంట్లోనే ఉండిపోయా. ఏ తప్పూ చేయకపోతే ఎందుకు పారిపోయారు. ఆయన ఇంట్లో దొరికిన మారణాయుధాలపై ఏం సమాధానం చెబుతారు. పాల్వాయి, కారంపూడి, కండ్లకుంటలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్వయంగా వెళ్లి దాడిచేసింది నిజం కాదా? ఈ గొడవలకు టీడీపీ అనుకూల అధికారులు కారణమని ఎలా అంటారు? ఇంత దాడి చేసినా హత్యాయత్నం కేసు కాకుండా 324 సెక్షన్ కేసు పెట్టారు. ఐజీ త్రిపాఠిని ఈసీ నియమిస్తే దానికి కూడా టీడీపీ కారణమంటారా అని బ్రహ్మారెడ్డి ప్రశ్నించారు.

### వైసీపీ అనుకూల పోలీసు అధికారులదే బాధ్యత: శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నెల 13న పోలింగ్ జరిగిన తీరును తక్కువ చేసి చూపించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందన్నారు. ప్రజలు భారీగా తరలివచ్చి వైసీపీకి వ్యతిరేకంగా ఓట్లు వేశారు. 85 శాతానికి పైగా పోలింగ్ జరగటంతో వైసీపీ తట్టుకోలేకపోతోంది. వైసీపీ దాడుల్లో గాయపడిన వారిలో 75 శాతం మందికి గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదు. టీడీపీ తరఫున ఏజెంట్లుగా కూర్చోవడమే వారు చేసిన తప్పా? రెంటాలలో మంజులపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. గతంలో పిన్నెల్లి పుట్టినరోజు వేడుకలకు ముగ్గురు సీఐలు, ఎస్ఐలు వెళ్లారు. నేను ఎంపీగా ఎప్పుడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు. ఎలాంటి చర్చకైనా సిద్ధం.. నా ఫోన్లు కూడా ఇస్తా. మాచర్ల దాడులకు కారణం వైసీపీ అనుకూల పోలీసు అధికారులే. దాడులు జరుగుతున్నాయన్నా పోలీసులు స్పందించలేదు. మా కదలికలు, చర్యలపై ఎలాంటి విచారణకైనా సిద్ధం. పల్నాడు జిల్లాలో గొడవలు జరుగుతాయని ముందే చెప్పాం. అదనపు పోలీసు బలగాలు పెట్టాలని చెప్పినా పట్టించుకోలేదు. ఎన్నికల రోజున అదనపు భద్రత ఎందుకు పెట్టలేదో చెప్పాలి. భద్రతా ఏర్పాట్లపైనా సిట్ అధికారులు విచారణ జరపాలి. గొడవలు జరిగినా పోలీసులు ఎందుకు స్పందించలేదు. పోలీసు అధికారులు ఎవరితో మాట్లాడారో సిట్ విచారణ జరపాలి. ఈసీని ఆత్మరక్షణలో పడేసేందుకే వైసీపీ కుయుక్తులు పన్నుతోంది. సిట్ అధికారులకు లేని పోని అంశాల్లో ఫిర్యాదు చేస్తోందని శ్రీకృష్ణదేవరాయలు తప్పుబట్టారు.



## దుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ

విజయవాడ: రాష్ట్రంలో అరాచక పాలన పోయి.. ప్రజాస్వామ్య పాలన సాధించుకునేందుకు అమ్మ ఆశీస్సులు కావాలని దివంగత నందమూరి తారకరామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ ఆకాంక్షించారు. విజయవాడ ఇంద్ర కీలాద్రిపైనున్న దుర్గమ్మ అమ్మవారిని మంగళవారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విభజన అనంతరం ఎంతో కష్టపడి పునాదుల నుండి నిర్మించు కుంటున్న రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి గెలిచాక సర్వ నాశనం చేశాడ న్నారు. చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ బాటలో పరుగులు పెడుతుందన్నారు. జూన్ 4 తర్వాత మళ్లీ అమ్మవారిని దర్శించుకుంటానని తెలిపారు. నందమూరి రామకృష్ణతో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, వీరమాచినేని శివప్రసాద్, వల్లూరు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీకి పోస్టింగ్ ఇవ్వకుండానే పంపించే కుట్ర

### క్యాట్ ఆదేశాలపై హైకోర్టుకు సీఎస్

అమరావతి: ఐదేళ్ల పదవీకాలం నష్టపోయినా సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుపై జగన్‌రెడ్డి కక్ష తీరినట్లు లేదు. ఏబీవీపై వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలను ఆపడం లేదు. ఏబీవీ ఈ నెలాఖరులో రిటైరవుతుండగా, ఆ లోపు పోస్టింగ్ ఇవ్వడానికి జగన్ రెడ్డికి మనసు రావటం లేదు. ఏబీవీకి పోస్టింగ్ ఇవ్వాలని, జీతభత్యాలు తక్షణమే చెల్లించాలని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్) ఆదేశించినా జగన్ సర్కార్ లెక్క చేయడం లేదు. ఆ ఆదేశాలను హైకోర్టులో సవాల్ చేసింది. ఆ కేసు ఈ నెల 23వ తేదీ (గురువారం) విచారణకు రానుంది. హైకోర్టులో తీర్పు వ్యతిరేకంగా వస్తుందని తెలిసినా ఏదో విధంగా కాలయాపన చేసి, పోస్టింగ్ ఇవ్వకుండానే ఏబీవీని రిటైర్ చేయాలనేది జగన్ ప్రభుత్వ ఎత్తుగడగా కనపడుతోంది. వెంకటేశ్వరరావు సస్పెన్షన్ ఎత్తివేయాలని క్యాట్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఒకే ఆరోపణపై రెండోసారి తనను సస్పెండ్ చేయడాన్ని ఏబీ వెంకటేశ్వరరావు సవాల్ చేయడంతో దానిపై విచారణ జరిపిన క్యాట్ ఈ నిర్ణయం తీసుకుంది.



తక్షణమే ఏబీ వెంకటేశ్వరరావుని సర్వీస్‌లోకి తీసుకుని ఆయనకు రావాల్సిన జీతభత్యాలు ఇవ్వాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సస్పెన్షన్ చట్ట విరుద్ధమని, ఒకసారి సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన తర్వాత కూడా రెండోసారి సస్పెండ్ చేయడం ఉద్యోగిని వేధించడమేనని అభిప్రాయ పడింది. 2019లో వైసీపీ అధికారం చేపట్టిన తరువాత 9 నెలల పాటు ఏబీవీకి పోస్టింగ్ ఇవ్వలేదు. నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు జరిగాయంటూ కేసు నమోదు చేసి విధుల నుంచి తప్పించింది. దాంతో ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించారు. తొలిసారి క్యాట్, కేంద్ర హోంశాఖలో ఊరట కలుగలేదు. సుప్రీంకోర్టుకు వెళ్లడంతో అనుకూలంగా తీర్పు వచ్చింది. బాధ్యతలు చేపట్టే సమయంలో మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. దానిపై మరోసారి క్యాట్‌ను ఆశ్రయించగా విచారణ జరిపి ఏబీవీకి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ ఆదేశాలను జగన్ సర్కార్ ఇప్పటికీ పాటించడం లేదు.

ఆయన ఈ నెలాఖరులో రిటైరవ్వాల్సి ఉంది. నెల రోజుల ముందు ఆయనకు క్యాట్ అనుకూలంగా తీర్పు చెప్పింది. కానీ పోస్టింగ్ ఇవ్వడానికి ప్రభుత్వం నిరాకరిస్తోంది క్యాట్ తీర్పు కాపీని సీఎస్‌కు ఏబీ వెంకటేశ్వరరావు పంపించారు. పోస్టింగ్, జీతభత్యాల గురించి అందులో ప్రస్తావించారు. ఆ ఫైల్‌ను సీఎం జగన్‌కు సీఎస్ పంపించారు. సీఎం జగన్ ఆదేశాలతో క్యాట్ తీర్పుపై హైకోర్టులో సవాల్ చేయాలని సీఎస్ నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించారని క్యాట్ తేలిస్తే .. దానిపై హైకోర్టులో పిటిషన్ వేయడం వింతగా ఉందని..కోర్టుల్లో మొట్టికాయలు పడినా.. కాలయాపన చేసి.. ఏబీవీకి పోస్టింగ్ రాకుండానే పదవీ విరమణ చేయించే ప్రయత్నమన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## కాకాణి నేరచరిత్రపై ఒక గ్రంథం రాయొచ్చు: సోమిరెడ్డి

నెల్లూరు: బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని ఓ ఫాం హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీలో వైసీపీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్టికర్‌తో ఉన్న కారు, ఆయన పాస్‌పోర్టు దొరికినా, అవి తనవి కావంటూ మంత్రి బుకాయిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. బెంగళూరురేవ్ మంగళవారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ కల్తీ మద్యం కేసు, కోర్టులో సాక్ష్యాల చోరీ కేసులో నిందితుడుగా ఉన్నా అప్పుడు బుకాయించినట్లే ఇప్పుడు కూడా ఎదురుదాడికి దిగుతున్నారని కాకాణిపై మండిపడ్డారు. అక్కడ దొరికిన గ్యాంగ్‌కు అసలు రింగ్ మాస్టార్ కాకాణి అన్నారు. రేవ్ పార్టీ జరిగిన ఫామ్ హౌస్ యజమాని గోపాల్‌రెడ్డి కాకాణికి మంచి మిత్రుడని సోమిరెడ్డి ఆరోపించారు. రేవ్ పార్టీతో సంబంధం లేనప్పుడు అక్కడ కాకాణి కారు స్టిక్కర్, పాస్‌పోర్టు ఎందుకు దొరికాయని ప్రశ్నించారు. నకిలీ పత్రాలు, నకిలీ మద్యం తయారీలో కాకాణికి సంబంధాలు ఉన్నాయన్నారు. ఐదు రాష్ట్రాలకు సంబంధించిన అంతరాష్ట్ర ముఠాతో కలిసి ఆయన పని చేశారని, ఈ కేసులో కేంద్రం జోక్యం చేసుకోవాలని అన్నారు. అక్రమ మైనింగ్, శాండ్, ఎర్ర చందనం స్మగ్లింగ్‌తో కాకాణికి సంబంధాలు ఉన్నాయని, ఆయన నేరచరిత్రపై ఒక పుస్తకం రాయవచ్చునన్నారు. సంఘ విద్రోహ శక్తులతో సంబంధం ఉన్నవ్యక్తి కాకాణి అని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు.

### హేమ కూడా పాల్గొన్నారు: బెంగళూరు సీపీ

ఈ రేవ్ పార్టీ ఎంట్రీ ఫీజు రూ.50 లక్షలు అని బెంగళూరు పోలీస్ కమిషనర్ దయానంద్ వెల్లడించారు. ఈ పార్టీలో వంద మంది పాల్గొన్నారని, వారిలో సినీ నటి హేమ కూడా ఉన్నారని స్పష్టం చేశారు. అయితే, తాను ఈ పార్టీలో పాల్గొనలేదని, సొంత ఫాంహౌస్ లోనే ఉన్నానంటూ హేమ విడుదల చేసిన వీడియో ఎక్కడ రికార్డ్ చేశారన్నదానిపై విచారణ జరుపుతున్నామని సీపీ వివరించారు. ఈ పార్టీలో ఇప్పటికే ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిర్వాహకుడు వాసుతోపాటు అరుణ్, సిద్దికి, రన్‌దీర్, రాజ్‌భవ్ లను పోలీసులు అరెస్టు చేశారు. వాసు బర్త్‌డే పార్టీలో డ్రగ్స్ వినియోగించినట్లు పోలీసులు తెలిపారు. సిద్దికి, రన్‌దీర్, రాజ్‌భవ్ లను డ్రగ్స్ పెడ్లర్లుగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# జగన్‌రెడ్డివి దొంగ అరుపులు

- ఎన్నికల హింసపై అసత్య ప్రచారాలు
- ఎన్నికల సంఘాన్ని తప్పుపడుతూ ఆరోపణలు
- అధికారులకు కులం రంగు పులిమే ప్రయత్నం
- వాస్తవంలో జగన్‌రెడ్డి సామాజిక వర్గీయ అధికారులే హింసకు బాధ్యులు

అమరావతి, చైతన్యరథం: ఎన్నికల సమయంలో, ఆ తర్వాత వైసీపీ మూకలు చెలరేగి జరిపిన హింసకాండకు మసిమూసి మారేడుకాయ చేసేందుకు జగన్‌రెడ్డి బృందం నానా తిప్పలు పడుతోంది. ఎన్నికల్లో హింస చెలరేగడానికి పోలీసు అధికారులను మార్చడమే కారణమని, అందుకు ఎన్నికల సంఘానిదే బాధ్యత అన్నట్లుగా ప్రచారం చేస్తోంది. గత ఐదేళ్ల కాలం నుండి అన్ని కీలక స్థానాల్లో తన అనుయాయులనే అధికారులుగా, పోలీసులుగా జగన్‌రెడ్డి పెట్టుకొని రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగించారు. ఎన్నికల సమయంలోనూ ఈ అధికారులను అడ్డు పెట్టుకొని హింసాకాండను సృష్టించైనా గెలవాలని పథకం రచించారు. ఈ విషయాన్ని పసిగట్టిన ప్రతిపక్షాలు జగన్‌కు తొత్తులుగా ఉండే అధికారులను మార్చాలంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశాయి. ఈ నేపథ్యంలోనే డీజీపీతోపాటు కొందరు అధికారులను ఎన్నికల సంఘం మార్చింది. కొత్తగా నియమించే వారి కోసం ఒక్కో పోస్టుకు ముగ్గురి పేర్లు చొప్పున ఇవ్వాలని జగన్ బృందంలో ముఖ్యుడైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని ఎన్నికల సంఘం కోరింది. జవహర్‌రెడ్డి పంపించిన జాబితా నుండే ఎన్నికల సంఘం కొత్త అధికారులను ఎంపిక చేసింది తప్ప తాను స్వంతంగా ఏ అధికారిని నియమించలేదు. అంటే కొత్తగా నియమించిన వారందర్నీ కూడా సిఫార్సు చేసింది రాష్ట్ర ప్రభుత్వ సిఎస్‌నే. కానీ హింసకు పాల్పడి ఆ తప్పులు ఎదుటివారిపైకి నెట్టేందుకై జగన్‌రెడ్డి బృందం ఆ అధికారులను ఎన్నికల సంఘమే నియమించిందన్నట్లుగా ప్రచారం చేస్తోంది. కొత్తగా నియమించింది జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను మాత్రమే. కానీ వారి కింద పనిచేసే వారందరూ పాతవారే. వారి పైన ఉన్న డిఐజీ, ఐజీ, సీఎస్ అందరూ పాత వారే. వీరి సహకారం లేకుండా కొత్తగా వచ్చిన వారు ఎంత మేరకు విధులు సక్రమంగా నిర్వర్తించగలరు. వీరి కిందిస్థాయి, పైస్థాయి అధికారులు సక్రమంగా పనిచేసి ఉంటే అధికారల వైఫల్యం వల్లే హింస జరిగిందనే అపవాదు ఎందుకు వస్తుంది.

### జగన్‌రెడ్డి సామాజిక వర్గీయ పోలీసులే బాధ్యులు

ఎన్నికల్లో తమ రౌడీ మూకలు సృష్టించిన రక్తపాతం, రౌడీయిజం నుండి జనం దృష్టిని మరల్చేందుకు వైసీపీ నేతలు పల్నాడు జిల్లా ఎస్పీ కులం ప్రస్తావన తీసుకువస్తున్నారు. ఎన్నికల్లో హింస చెలరేగిన వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వ సీఎస్, డీజీపీని పిలిపించుకొని హింసను ఎందుకు అరికట్టలేకపోయారని చీవాట్లు పెట్టింది. హింసను అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారని అడగగా నలుగురు పై స్థాయి అధికారులతోపాటు 12 మంది కిందిస్థాయి అధికారులపై చర్యలకు సీఎస్, డీజీపీ ప్రతిపాదించారు. ఈ క్రిందిస్థాయి అధికారుల్లో సగం మంది జగన్‌రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి? వాస్తవం ఏంటంటే కిందిస్థాయిలో తన తొత్తులుగా ఉన్న అధికారులకు తాడేపల్లి ప్యాలేస్ నుండి నేరుగా ఆదేశాలు వెళ్లాయి. వారి ఆదేశాల ప్రకారమే ఆ కిందిస్థాయి అధికారులు వైసీపీ మూకలు అరాచకానికి పాల్పడుతున్నా అడ్డుపడకపోగా..ఇంకా వారికి సహకరించారు.

### అధికారుల అండతో గెలిచేందుకు జగన్‌రెడ్డి కుట్ర

గత ఐదేళ్లుగా అన్ని కీలక పదువుల్లో తన కులం వారినే పెట్టుకుని పాలన, పోలీసు యంత్రాంగాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించిన జగన్ రెడ్డి, జవహర్ రెడ్డిలు పోలింగ్ రోజు నుండి జరిగిన హింసకు కేంద్ర ఎన్నికల సంఘందే బాధ్యత అనడం వారి రాజకీయ దిగజారుడు తనానికి అద్దం పడుతోంది. తమ కనుసన్నల్లో నడిచే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ద్వారా ఈ ఎన్నికల్లో అక్రమాలు, అగడాలకు పాల్పడి ప్రజా తీర్పును తారు మారు చేసి.. ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలో మరోసారి కొనసాగాలని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కుట్ర పన్నారు. దీనికి సాక్ష్యం జగన్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనం. మాజీ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి పక్షపాత వైఖరికి వ్యతిరేకంగా ఎన్నికల సంఘానికి పలు ఫిర్యాదులు అందాయి. గత నెల 16న చిలకలూరిపేటలో జరిగిన ప్రజా గళం సభలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీగారు పాల్గొన్న సందర్భంగా పోలీసు యంత్రాంగ వైఫల్యం నగ్నంగా బయట పడింది. వీటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని తొలగించాలని ఆదేశించింది. ఇది జరిగిన రెండు రోజులకే.. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు సరిగా జరుగుతాయన్న నమ్మకం లేదని బహిరంగంగా వ్యాఖ్యానించి.. తాను డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిపై ఎంత నమ్మకం పెట్టుకున్నాడో స్వయంగా వెల్లడించుకున్నారు. ఇందులో భాగంగా డీజీపీ రెడ్డిగారు లేక పోతే తన ఎన్నికల కుట్రలు సాగవని స్వయంగా చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో.. పోలింగ్ రోజు అయిన మే13 నుండి పలు ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనలకు, రక్తపాతానికి పూర్తిగా జగన్ రెడ్డి ప్రభుత్వమే కారణం.

### రాష్ట్రానికి అప్రతిష్ట తెచ్చిన జగన్‌రెడ్డి, జవహర్‌రెడ్డి

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిల నిర్వాకంతో రాష్ట్రం పరువు, ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పరువు గంగలో కలిసిపోయింది. ఎన్నికల సందర్భంగా జరిగిన పలు హింసాత్మక సంఘటనలపై క్షుణ్ణంగా విచారించి, సంబంధిత అధికారులపై పటిష్టమైన చర్యలను సూచించడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ పరిణామం జగన్ రెడ్డి ప్రభుత్వంపై పడిన పెద్ద మచ్చ. రాష్ట్రంలోనే కాక, దేశంలో కూడా ఇప్పటివరకు ఇలా జరగలేదు. ఎన్నికల సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనలతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిల చేతులు రక్తసిక్తం అయ్యాయని ఒక సందేశం స్పష్టమౌతోంది. రాష్ట్రంలో ఇంతకముందు ఎన్నడూ లేని విధంగా ఎన్నికల సందర్భంగా వీరిద్దరూ రక్త చరిత్ర సృష్టించారు.

### జగన్‌రెడ్డి నైజమే హింసా ప్రవృత్తి

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గత చరిత్రే ఈ ఎన్నికల్లో జరిగిన హింసకు మూలం. జగన్ రెడ్డి పెత్తందారి తనం, ప్రజాస్వామ్య వ్యతిరేకత, అక్రమ ధనార్జన కాంక్ష, అధికారం కోసం ఆరాటం, నేర ప్రవృత్తికి పరాకాష్టే ఇటీవల ఎన్నికల సందర్భంగా జరిగిన హింస, రక్తపాతం. తన తాత రాజారెడ్డిని ఆదర్శంగా తీసుకొని డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టిన పెత్తందారి, ప్రజాస్వామ్య వ్యతిరేకి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. తన నిర్వాకాలను ప్రశ్నించే వారు, రాజకీయ ప్రత్యర్థులు ఉండటం జగన్ రెడ్డికి ఏమాత్రం ఇష్టం ఉండదు. అందుకనే గత ఐదేళ్లుగా ప్రతిపక్ష పార్టీల నాయకులు, శ్రేణులపై పోలీసుల అండదండలతో పలు అరాచకాలకు పాల్పడ్డారు. అక్రమ కేసులతో వారిని నిర్బంధించడం ఆనవాయితీగా మార్చుకున్నారు. రా.. కదలిరా!, ఇదేం ఖర్మరాష్ట్రానికి, బాదుడే బాదుడు వంటి కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన ప్రతిపక్షనాయకుడు చంద్రబాబుపై పలు అక్రమ కేసులు పెట్టి.. 52 రెండు రోజుల పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో నిర్బందించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను కూడా పలు ఇబ్బందులకు గురిచేశారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం యాత్రను అడ్డుకోవడానికి సకల ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వేలాది మంది రాజకీయ కార్యకర్తలను, అమాయక ప్రజలను అరెస్ట్‌లు చేసి జైళ్లకు పంపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దాడులు, దౌర్జన్యాలకు దిగజారి ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు కనీసం నామినేషన్ వేయకుండా చేసి ఏకగ్రీవాలంటూ అక్రమంగా అధికారాన్ని చేజిక్కించుకున్నారు. తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల్లో వేల సంఖ్యలో తప్పుడు ఓటరు కార్డులు సృష్టించి, వందలాది బస్సుల్లో పక్క రాష్ట్రం నుంచి కూలీ ఓటర్లను తోలకొచ్చి ప్రజల తీర్పును తారుమారు చేశారు. ఇదే విధంగా 2024 ఎన్నికల్లో ప్రజా తీర్పును అవహాస్యం చేయాలనుకుని.. పోలింగ్ రోజున భయోత్పాతం సృష్టించి, ఓటింగ్ శాతాన్ని తగ్గించి ఏదో విధంగా ఎన్నికల్లో నెగ్గాలనుకొని కుట్ర పన్నారు. ఈ ఆలోచన విధానం పర్యవసానమే ఐదారు జిల్లాల్లో వైసీపీ మూకలు పాల్పడిన హింసాత్మక ఘటనలు, జరిగిన రక్తపాతం. తీరా జగన్‌రెడ్డి నైజాన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకొని వెల్లువలా వచ్చి ఓట్లు వేశారు. హింసాత్మక ఘటనలకు వైసీపీ మూకలు పాల్పడినప్పటికీ ప్రజలు మాత్రం భయపడకుండా ఓటేశారు. ఇందుకు పల్నాడు జిల్లాలో అత్యధికంగా పోలింగ్ శాతం నమోదవ్వడమే ఉదాహరణ. ప్రజల్లో ఇంకా పలచనయి పోయామని గ్రహించిన జగన్‌రెడ్డి బృందం ఇప్పుడు దొంగ అరుపులు అరుస్తోంది. తప్పును ఎన్నికల సంఘంపైకి నెట్టే ప్రయత్నం చేస్తోంది.

---

## అనుక్షణం అప్రమత్తం

- ఈవీఎంల భద్రతపై నిర్లక్ష్యం వద్దు
- మన్యం కలెక్టర్ నిశాంత్‌కుమార్

అమరావతి(చైతన్యరథం): ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ రూముల వద్ద అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పోలీసులను ఆదేశించారు. ఉల్లిభద్రలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాలలోని స్ట్రాంగ్ రూములను ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూములకు వేసిన తాళాలు, సీళ్లు, సీసీ కెమెరాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. కురుపాం, సాలూరు, పార్వతీపురం, పాలకొండ నియోజకవర్గాల ఈవీఎంలతో పాటు అరకు పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ బాక్సులను ఇక్కడే భద్రపర్చామన్నారు. ఈవీఎంల పర్యవేక్షణపై ఎలాంటి నిర్లక్ష్యం వద్దని భద్రత సిబ్బందికి సూచించారు. జూన్ 4న జరిగే లెక్కింపు కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామన్నారు. స్ట్రాంగ్ రూము ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను నోప్లై జోన్‌గా ప్రకటించినట్లు తెలిపారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ..ఓట్ల లెక్కింపు రోజు వరకు స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. సమన్వయ లోపం తలెత్తకుండా లెక్కింపు సజావుగా జరిగేలా దృష్టి సారిస్తున్నామన్నారు. కలెక్టర్, ఎస్పీ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, కంట్రోల్ ఇన్‌చార్జి ఆర్‌వీ సూర్యనారాయణ, పలు శాఖల అధికారులు ఉన్నారు.

### ప్రశాంత కౌంటింగ్‌కు సహకరించాలి: ఎస్పీ గరుడ

ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ సుమిత్ సునీల్ కోరారు. స్థానిక పీజీఎన్ కల్యాణ మండపంలో మంగళవారం దర్శి నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, పెద్దలతో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. రాష్ట్రంలోని అత్యధికంగా దర్శి నియోజకవర్గంలో 90.91 శాతం పోలింగ్ నమోదు కావటం అభినందనీయమన్నారు. పోలింగ్ సందర్భంగా దర్శి, బొట్లపాలెం, దేవవరం గ్రామాల్లో హింసాత్మక సంఘటనలు జరగటం బాధాకరమన్నారు. పార్టీలు, కుల, మతవర్గాలుగా విడిపోయి పంతాలు, పట్టింపులతో దాడులు చేసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా సామాన్య ప్రజల హక్కులకు భంగం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా బాంబులు, ఇతర మారణాయుధాలు నిల్వ ఉంచినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. రాయలసీమతో పాటు పక్కనున్న పల్నాడు జిల్లాలో జరిగిన హింసాత్మక సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కమిషన్ కొత్త నిబంధనలు పెట్టినట్టు చెప్పారు. ఎవరి వద్దనైనా 9 ఇంచులకు మించిన కత్తిలాంటి మారణాయుధాలు కలిగి ఉండరాదన్నారు. పోలీసులు అన్నీ గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తారని, తనిఖీల్లో మారణాయుధాలు పట్టుబడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది వాట్సాప్‌లలో, ఫేస్‌బుక్‌లలో రెచ్చగొట్టే అభ్యంతకర పోస్టింగులు పెడుతున్నారని, వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు.

## మాచర్ల ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

*టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారు నాయక్*

మాచర్ల (చైతన్యరథం): ఈనెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల మండలం, పాల్వాయిగేటు గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎమ్‌లను బద్దలు కొడుతున్న వీడియోపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారునాయక్ డిమాండ్ చేశారు. పాల్వాయిగేట్ గ్రామంలోని పోలింగ్ కేంద్రం 202లో ఈవీఎమ్‌లను తన అనుచరులతో కలిసి పగలకొట్టిన పిన్నెల్లి... అక్కడున్న ఓటర్లను, అధికారులను భయభ్రాంతులకు గురిచేశారని ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిసారించి చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వాయిగేటు గ్రామంలోని 202 పోలింగ్ బూత్‌తో పాటు నియోజకవర్గంలోని చింతల మండలం, రెంటాల గ్రామం, వెల్దుర్తి



మండలం కల్లకుంట గ్రామం, కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామాల్లో సైతం రీపోలింగ్ నిర్వహించాలని ధారునాయక్ డిమాండ్ చేశారు. ఓటమి భయంతోనే మాచర్లలో వైసీపీ నేతలు ఎన్నికల వేళ దౌర్జన్యాలకు పాల్పడ్డారని, ఎన్నికల అనంతరం జరిగిన దాడుల వెనుక వైసీపీ నేతల హస్తం ఉందన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా ప్రవర్తించడం దుర్మార్గమని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ధారునాయక్ అన్నారు.

# కౌంటింగ్ ఏజెంట్ల నియామకంపై మార్గదర్శకాలు ఇవ్వండి

## అడిషనల్ సీఈఓకు టీడీపీ నేతల వినతి

- కౌంటింగ్ ఏజెంట్లకు నేరచరిత్ర ఉండకూడదనే నిబంధన లేదు
- ఈసీ నిబంధనలకు విరుద్ధంగా రాజానగరం ఆర్వో సర్క్యులర్ జారీ చేశారు
- ఇప్పటికీ కొంతమంది పోలీసు అధికారులు వైసీపీకి కొమ్ముకాస్తున్నారు
- కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి



అమరావతి(చైతన్యరథం): కౌంటింగ్ ఏజెంట్ల నియామకంపై రిటర్నింగ్ అధికారులకు (ఆర్వో) స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఎన్నికల సంఘాన్ని టీడీపీ నేతలు కోరారు. అదే విధంగా కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి (అడిషనల్ సీఈఓ) కోటేశ్వరరావుకు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు నేతృత్వంలోని టీడీపీ బృందం మంగళవారం వినతి పత్రం సమర్పించింది. కౌంటింగ్ ఏజెంట్లకు నేర చరిత్ర ఉండరాదంటూ తూర్పుగోదావరి జిల్లా రాజానగరం ఆర్వో సర్క్యులర్ జారీ చేశారని, ఇది కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధమని అడిషనల్ సీఈఓ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలో ఆర్వోలకు తగు మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ జూన్ 4న జరగబోయే కౌంటింగ్ ప్రక్రియలోని కొన్ని విషయాలపై ఎన్నికల సంఘంతో చర్చించామన్నారు. ఎక్కడా లేని విధంగా కౌంటింగ్ ఏజెంట్ల లిస్టు ఇవ్వాలంటూ రాజానగరం ఆర్వో సర్క్యులర్ జారీ చేశారు. గతంలో కూడా పోలింగ్ ఏజెంట్ల నేర చరిత్ర తెలపాలంటూ ఆర్వో ఆదేశాలిస్తే మేము ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్ళాం. అటువంటి నిబంధన ఎన్నికల మార్గదర్శకాల్లో ఎక్కడా లేదని సీఈవో వివరణ ఇచ్చారు. పోలింగ్‌కి ఒక్క రోజు ముందు ఏజెంట్ల లిస్ట్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌కు ఇస్తే చాలు అని సర్క్యులర్ కూడా జారీ చేశారు. కానీ ఇప్పుడు కౌంటింగ్ ప్రక్రియలో కూడా ఆర్వోలు అదే అంశాన్ని తిరిగి తెర మీదకు తీసుకువచ్చారు. అందుకే పోలింగ్ ఏజెంట్లను అనుమతించిన విధంగానే అలానే కౌంటింగ్ ఏజెంట్ల విషయంలో కూడా సర్క్యులర్ జారీ చేయాలనీ ఈసీని కోరామని ఆనందబాబు తెలిపారు

### ప్రజలు మొత్తం గమనించారు....

కొంతమంది పోలీసు అధికారులు ఇప్పటికీ జగన్ రెడ్డికి తాబేదారులుగానే పనిచేస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో వేల మంది టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించిన వారిపై కేసు నమోదు చేశారు. కక్షపూరితంగా కొన్ని కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ లో వందల మంది పేర్లు నమోదు చేసి, అది చాలకుండా అదర్స్ అని పెట్టి కేసుని అలానే ఉంచేస్తున్నారు. పోలింగ్ ఏజెంట్లుగా ఉండే టీడీపీ కార్యకర్తల పేర్లు అటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయాలనే కుట్ర పన్నారు. కూటమి నేతలకు, కార్యకర్తలకు ఏజెంట్లకు ఇబ్బందులు కలిగించాలని ప్రయత్నించినా ఈసీ మార్గదర్శకాలతో అది విఫలమయింది. ఇప్పుడు కౌంటింగ్ ప్రక్రియలో కూడా అవే ఇబ్బందులు సృష్టించాలని చూస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సరైన మార్గదర్శకాలు జారీ చేయాలి. పోలింగ్ రోజు నుంచి వైసీపీ మోకలు ఎటువంటి అల్లర్లు, దాడులు చేశారో ప్రజలంతా గమనించారు. వైసీపీ గుండాలకు కొంతమంది పోలీసులు ఏ విధంగా సహాయం చేశారో కూడా ప్రజలు చూశారు. కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని అడిషనల్ సీఈవోను కోరామని ఆనంద బాబు తెలిపారు. ఎన్నికల సంఘాన్ని కలిసిన వారిలో నక్కా ఆనందబాబుతో పాటు ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టబత్తిన చిట్టిబాబు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, భాస్కరరావు, దామోదర్ రాజు, తదితరులు ఉన్నారు.

# బాటా-తానా ఆధ్వర్యంలో ఘనంగా 'పాఠశాల' 11వ వార్షికోత్సవం!

## ముఖ్య అతిథిగా శాంతా క్లారా బోర్డు అఫ్ ఎడ్యుకేషన్ 'తారా కృష్ణన్'!



బే ఏరియా తెలుగు అసోసియేషన్(బాటా) మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల 11వ వార్షికోత్సవ సంబరాలు (వసంతోత్సవము) ఘనంగా ముగిశాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, శ్రేయో భిలాషులు కలిసి మొత్తం 500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు దనం ఉట్టిపడేలా ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సంబరాలు ఆకట్టుకున్నాయి. 6 గంటలపాటు జరి గిన ఈ వార్షికోత్సవ సంబరాలలో భాగంగా పాటలు, పద్యాలు, స్కిట్లు, వక్తల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఆడిటోరియాన్ని రంగురంగుల బ్యానర్లు, పూలు, ఇతర కళాకృతులతో అందంగా అలంకరించడం తో అక్కడ పండుగ వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమా నికి వచ్చిన అతిథులు, కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు అందరూ అచ్చ తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి తళుక్కుమన్నారు.విజయ ఆసూరి (సలహాదారు), వెంకట్ కోగంటి (తానా జాయింట్ సెక్రటరీ), వెంకట్ అడుసుమిల్లి (తానా ఆర్ ఆర్, నార్త్ కాలిఫోర్నియా), ప్రసాద్ మంగిన (సలహా దారు), డాక్టర్ రమేష్ కొండా, వీరు ఉప్పల, డా.గీతా మాధవి & సుబ్బారావు చెన్నూరిలు పాఠశాల వార్షిక దినోత్సవానికి హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రు లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన తానా & బాటా ఎగ్జిక్యూటివ్ టీమ్‌లకు బృందం కృతజ్ఞతలు తెలిపి, ఉపాధ్యాయులు మరియు కోఆర్డినేటర్ల ప్రయత్నాలను ప్రశంసించారు. ప్రతి ఏటా బే ఏరియాలో పాఠశాలకు ఆదరణ పెరుగు తోందని, బే ఏరియాలో 400మందికి పైగా విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నారైల పిల్లల కోసం ప్రత్యే కంగా రూపొందించిన పాఠ్యాంశాలు ద్వారా భవిష్యత్ తరాలకు తెలుగు భాష, సంస్కృతిని నేర్పడమే పాఠశాల కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వారు చెప్పారు.' సాగ సరి అత్త గడసరి కోడలు' స్కిట్, 'ఎందరో మహాను భావులు'(నాటిక), 'అంబ పలుకు.. జగదాంబ పలుకు' (అవధానం), 'మంత్రి ఎంపిక', 'మోహిని భస్మాసుర', శ్లోకాలు, పద్యాలు, గేయాలను విద్యార్థులు ప్రదర్శించి ఆహూతులను అలరించారు. విద్యార్థులు, వారి తల్లి దండ్రుల ప్రశ్నలు, సందేహాలను పాఠశాల కో ఆర్డినేట ర్లు నివృత్తి చేశారు. పాఠశాల రిజిస్ట్రేషన్ బూత్ మరియు ఈ లెర్నింగ్ మీద స్పెషల్ డెమో కూడా ఏర్పాటు చేశారు. చాలామంది విద్యార్థులు పాఠశాలలో చేరేందుకు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమం మొత్తానికి 'గ్రాడ్యుయేషన్ వాక్' హైలెట్‌గా నిలిచింది. ప్రతి సెంటర్ నుంచి విద్యార్థులు, టీచర్లు వేదికపైకి వచ్చి వారి సర్టిఫికెట్లు అందుకున్నారు. గ్రాడ్యుయేషన్ మ్యూ జిక్ బ్యాగ్రౌండ్ లో ప్లే అవుతుండగా వారు సర్టిఫికెట్లు అందుకున్న దృశ్యాన్ని చూసి అతిథులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు భాషా వికాస పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.శాంతా క్లారా బోర్డు అఫ్ ఎడ్యుకేషన్ 'తారా కృష్ణన్' ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల నిర్వాహకులను అభినందించారు.పాఠశాల చేపట్టిన ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చి సహకరించిన బాటా బృందాన్ని పరిచయం చేసి వారిని బాటా అధ్యక్షుడు కొండల్ రావు అభినందించారు. శివ కాడా (వైస్ ప్రెసిడెంట్), వరుణ్ ముక్క (సెక్రటరీ), హరి సన్నిధి(జాయింట్ సెక్రటరీ)లతో కూడిన ఎగ్జిక్యూటివ్ కమిటీని, రవి తిరువీధుల, కామేష్ మల్ల, శిరీష బత్తుల, యశ్వంత్ కుదరవల్లి, సుమంత్ పుసులూరి తో కూడిన "స్టీరింగ్ కమిటీ"ని, కల్చరల్ డైరెక్టర్లు శ్రీదేవి పసుపులేటి, శ్రీలు వెలిగేటి, తారక దీప్తిలతో కూడిన 'సాంస్కృతిక కమిటీ'ని, సురేష్ శివపురం, రవి పోచిరాజు, సందీప్ కేదారిశెట్టిలతో కూడిన నామినేషన్ కమిటీని, సంకేత్, ఉదయ్, ఆదిత్య, గౌతమి, సందీప్, లతో కూడిన యూత్ కమిటీని పరిచయం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బాటా బృందానికి, వినోదభరితమైన సాయంత్రాన్ని అందించిన బృందానికి BATA "సలహా బోర్డు" సభ్యులు జయరాం కోమటి, విజయ ఆసూరి, వీరు ఉప్పల, ప్రసాద్ మంగిన, కరుణ్ వెలిగేటి, రమేష్ కొండా, కళ్యాణ్ కట్టమూరి, హరినాథ్ చీకోటి శుభాకాంక్షలు తెలిపారు. తానా టీం మెంబర్ శ్రీనివాస్ వల్లూరిపల్లి కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.బే ఏరియా పాఠశాల కో ఆర్డినేటర్లు: శ్రీదేవి ఎర్నేని, సురేష్ శివపురం, శ్రీదేవి పసుపులేటి, రామదాసు పలి, సునీత రాయపనేని, రవి పోచిరాజుటీచర్లు: పద్మ సొంటి, విజయ గోపరాజు, శ్రీవిద్య యలమంచిలి, షీలా గోగినేని, శ్రీకాంత్ దాశరధి, పద్మ విశ్వనాథ్, ధనలక్ష్మి, శరత్ పోలవరపు, దీప్తి మండలి, దీపికా బీహెచ్ఎస్, రాగిని అరసాడ, ధన కనగాల, శ్యామ్ బాలె, శ్రీనివాస్ కొల్లిఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ పసందైన విందు భోజనాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు.



### మరో రూ.2 వేల కోట్ల అప్పు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జగన్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చివేసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన తర్వాత కూడా అప్పు చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి మంగళ వారం మరో రూ.2 వేల కోట్ల అప్పు తీసుకొచ్చింది. వెయ్యి కోట్ల రూపాయలు 17 ఏళ్లకు 7.40శాతం వడ్డీకి తీసుకుంది. మరో వెయ్యి కోట్ల రూపాయలు 7.38 శాతం వడ్డీకి 20 ఏళ్లకు అప్పు తీసుకుంది. సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా గత వారం ఆర్బీఐ నుంచి రూ. 4 వేల కోట్లు అప్పు తీసుకున్న సంగతి తెలిసిందే.

చైతన్యరథం

# ఉపాధి హామీ కూలీల కష్టాలు తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత



- పొలానికి వెళుతూ దారి మధ్యలో ఉపాధి కూలీలతో సమావేశం
- కూలి గిట్టుబాటు కాలేదని మహిళల ఆవేదన
- అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామన్న పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటికి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామం నుంచి ఆమె తన పొలానికి వెళ్తున్న సమయంలో దారి మధ్యలో ఉపాధి హామీ కూలీలు పని చేయడాన్ని గమనించారు. వెంటనే అక్కడ ఆపి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. వారి కష్టనష్టాలపై చాలా సేపు మాట్లాడారు. అక్కడ కూలీలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

ప్రతిరోజు తమకు పనులు కల్పించడం లేదని కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదని వారు సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె మాట్లాడుతూ మరో 15 రోజుల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఖచ్చితంగా ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించడమే కాకుండా కూలీ కూడా గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు...

## నిందితుల అరెస్టులో పక్షపాతం వద్దు

- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



పల్నాడు (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులపై వైసీపీ నాయకులు దాడులకు పాల్పడ్డారని, అధికార పార్టీకి కొమ్ముకాసే పోలీస్ అధికారులు కొంత మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనా యించి, ఘర్షణలకు సంబంధం లేని వారిని కేసులో ఇరికించి పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడిన అధికార వైసీపీ నాయకులను అరెస్ట్ చేయకుండా పోలీసులు పక్షపాతం చూపిస్తున్నారని అన్నారు.

దుర్మార్గంగా వైసీపీ ఎమ్మెల్యేలు, వాళ్ళ అనుచరులు మా పార్టీ అభ్యర్థుల వాహనాలను, ఆస్తులను ధ్వంసం చేశారని, కొన్ని వాహనాలకు నిప్పు పెట్టి కాల్చి వేశారని తెలిపారు. వైసీపీ శ్రేణుల దాడిలో గాయపడిన మా పార్టీ సానుభూతిపరులు ఇచ్చిన కేసులను కూడా పోలీసులు తీసుకోలేదని, వైసీపీ వర్గీయులను విహార యాత్రలకు పంపించి కేవలం తెలుగుదేశం పార్టీ వారిని మాత్రమే అరెస్ట్ చేయడం సరికాదన్నారు. పల్నాడులో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పి, పోలీసులు నిష్పక్షపాతంగా పని చేసి తమ నిజాయితీని నిరూపించుకోవాలని కొమ్మాలపాటి డిమాండ్ చేశారు.

## సిట్ నివేదిక అంతా డొల్ల

- సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలి
- డిమాండ్ చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



తిరుపతి (చైతన్యరథం) : ఎన్నికల అనంతరం రాష్ట్రం లో జరిగిన అల్లర్లు, హింసపై సమగ్ర విచారణ చేపట్టేందు కు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాటైన సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) పూర్తిస్థాయి విచారణ చేపట్టకుండానే నివేదిక రూపొందించి రాష్ట్ర డీజీపీకి అందించడం దారుణమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. సిట్ నివేదిక అంతా ఒట్టి డొల్లగా ఉందని ఆయన ఆరోపించారు. మంగళవారం చిత్తూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో సప్తగిప్రసాద్ మాట్లాడుతూ... సిట్ ఇచ్చిన 150 పేజీల నివేదిక మొత్తం డొల్ల లాగా కనిపిస్తుందని, కేవలం రెండు రోజుల్లో తూతూ మంత్రంగా విచారణ జరిపి నివేదిక ఇచ్చిన నివేదిక ఎంతవరకు కరెక్ట్ గా ఉంటుందో అర్థంకావడం లేదన్నారు. ఎన్నికల అనంతరం చంద్రగిరి, పల్నాడు, అనంతపురం, విశాఖపట్నంలో జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ కేవలం రెండు రోజుల్లో ఇచ్చిన నివేదిక పోలీసులు, తీసుకున్న చర్యలు అన్నీ కూడా నమ్మశక్యంగా లేవన్నారు. దాదాపు 1370 మంది పైన కేసులు నమోదు చేస్తే, అరెస్టు చేసింది కేవలం 124 మంది మాత్రమేనని, ఇప్పటికీ 1152 మందిని అరెస్టు చేసి విచారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎఫ్ఐఆర్‌లలో నమోదు చేసిన సెక్షన్లన్నీ కూడా అత్యంత బలహీనమైనవని, అంతే తప్పించి ఘటనలకు మూల కారణమైన ఎమ్మెల్యేలని, కనీసం పిలిచి విచారించకపోవడం దురదృష్టకరమన్నారు. సిట్ నివేదికపై ప్రజలకు ఇప్పటికే నమ్మకం లేకుండా పోయిందని, ఈ సిట్ నివేదికపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

## పెడనలో తంతే పెనమలూరులో పడ్డావ్

- పెనమలూరులో ప్రజలు తన్నుడుకు నీ బతుకేంటో
- మీ దొంగ ఊరు దాటాలంటే కోర్టు పర్మిషన్ కావాలి
- ఓటమి భయం, ఫ్రస్టేషన్ జోగి మాటల్లోనే తెలుస్తోందని గురుమూర్తి ఎద్దేవా



విజయవాడ (చైతన్యరథం): ఓడిపోతున్నామనే భయంలోంచి వస్తున్న అసహనంతో జోకర్ జోగి రమేష్ ఏం వాగుతున్నాడో అతనికే తెలియడం లేదని తెలుగుదేశంపార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఎద్దేవా చేశారు. మీ దొంగ జగన్‌రెడ్డి ఊరు దాటాలంటే సీబీఐ అధికారుల్ని బ్రతిమాలుకుని పాస్‌పోర్టు తెచ్చుకోవాలి. కోర్టు ముందు చేతులు కట్టుకుని వీసా తచ్చుకోవాలి. కానీ మా నాయకుడు చంద్రబాబు యూనివర్శల్ లీడర్. అతను ఎక్కడికైనా ఎప్పుడు వెళ్లినా స్వతంత్రంగా వెళ్తాడే తప్ప మీలా లండన్ అని చెప్పి ప్యారిస్‌లో దిగడు అని తెలుసుకో. పెడన ప్రజలు తంతే పెనమలూరులో పడ్డావ్ అయినా ఇంకా సిగ్గు రాలేదా రమేష్ అని ప్రశ్నించారు. పెనమలూరులో అడుగు పెట్టిన మర్నాడే చోడవరం ఇసుక ర్యాంపుపై పడి పందికొక్కులా తవ్వుకున్న నీవు నీతి నిజాయితీ గురించి మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసిన జగన్‌రెడ్డి.. తాను దిగిపోతూ కూడా ప్రజల ప్రాణాలను తీయడం దుర్మార్గమన్నారు. పేదలపై జగన్ రెడ్డి ఎంత కక్ష సాధింపుతో ఉన్నాడో ఎన్నికల తర్వాత రోజు నుండి జరుగుతున్న దురాగతాలే నిదర్శనం. జగన్ రెడ్డి లాంటి రాక్షసులకు వంత పాడుతూ జోగి రమేష్ తెలుగుదేశం పార్టీ గురించి, చంద్రబాబు గురించి తేడాగా మాట్లాడితే ప్రజలంతా కలిసి తోలు వలిచేయడం తథ్యమ న్నారు. రాష్ట్రంలో జరిగిన ప్రతి గొడవకూ కారణం వైసీపీ నేతలేనని ప్రజలే చెబుతున్నారు. అయినా తెలుగుదేశం పార్టీపైకి నెట్టాలనుకుంటే ప్రజలు నమ్మబోరు. మాజీ ముఖ్యమంత్రి ఇంటిపైకి రౌడీలను వేసుకెళ్లిన జోగి రమేష్ లాంటి వీధి రౌడీలు ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతుంటే కుక్కలు కూడా ఈసడించుకుంటున్నాయని అన్నారు. జూన్ 4 తర్వాత వైసీపీ ప్యాకప్ తథ్యమని వీరంకి వెంకట గురుమూర్తి సవాల్ చేశారు.

## బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో అరాచక పాలన పోయి.. ప్రజాస్వామ్య పాలన సాధించుకునేందుకు అమ్మ ఆశీస్సులు కావాలని నందమూరి తారకరామారావు తనయుడు నందమూరి రామకృష్ణ ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపైనున్న దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు. విభజన అనంతరం ఎంతో కష్టపడి పునాదుల నుండి నిర్మించు కుంటున్న రాష్ట్రాన్ని జగన్ రెడ్డి గెలిచాక సర్వనాశనం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జూన్ 4న ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జూన్ 4 తర్వాత మళ్లీ అమ్మవారిని దర్శించు కుంటానని రామకృష్ణ తెలిపారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, వీరమాచినేని శివప్రసాద్, పల్లూరు కిరణ్ , తదితరులు అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

## టీడీపీ నేతలపై దాడి చేయడం హేయం



- రంగన్నగూడెంలో 'ఆళ్ళ' ను పరామర్శించిన 'యార్లగడ్డ'

గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గంలో ఓటమి భయంతోనే పోలింగ్ రోజున వైసీపీ శ్రేణులు కొత్తమల్లవల్లితో సహా అనేక గ్రామాల్లో టీడీపీ నాయకులపై దాడులు చేశారని, టీడీపీ నేతలపై దాడిచేయటం హేయం అని గన్నవరం నియోజకవర్గం ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఇటీవల కొత్త మల్లవల్లిలో జరిగిన ఎన్నికల సందర్భంగా వైసీపీ శ్రేణుల దాడికి గురైన రాష్ట్ర టీడీపీ నేత అళ్ళ వెంకట గోపాలకృష్ణారావును రంగన్నగూడెంలో ఆయన నివాసంలో మంగళవారం టీడీపీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా దాడికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం నుంచి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికలలో పోలింగ్ రోజున ఎన్డీయే కూటమి అభ్యర్థులకు సానుకూలమైన వాతావరణం ఉండటంతో వైసీపీ శ్రేణులు ఈర్ష్యాఅసూయలతో దాడులు చేశారని అన్నారు. నియోజకవర్గంలో పోలింగ్ రోజున నాలుగైదు గంటలు నిలబడి ఎంతో సహనంతో ఓటర్లు ఓటు వేశారని దానివల్ల 84.80% పోలయ్యిందని, గన్నవరం నుంచి, మచిలీపట్నం పార్లమెంటు ఎన్డీయే కూటమి జనసేన అభ్యర్థి వల్లభనేని బాలసౌరికి మంచి మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ టీడీపీ పోల్‌మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన 'అళ్ళ'పై పోలింగ్ రోజు వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్త మల్లవల్లిలో శాంతి భద్రతలను కఠినంగా అమలుపరుస్తామని తెలియజేశారు.

చైతన్యరథం

# ఆరోగ్యశ్రీకి ఇవ్వాల్సిన డబ్బులన్నీ ఏం చేశారు జగన్?

**- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నిలదీత**

చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ, ఎంప్లాయీ హెల్త్ స్కీమ్ - ఈహెచ్‌ఎస్‌కు ఇవ్వాల్సిన డబ్బులన్నీ ఏం చేశారంటూ జగన్ ప్రభుత్వాన్ని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు నిలదీశారు. బకాయిల కోసం ఆస్పత్రుల యాజమాన్యాలు ఏళ్ల తరబడి మొత్తుకుంటున్నా పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు రూ.1500 కోట్ల రూపాయల వరకు రావాల్సిన బిల్లుల కోసం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు సేవలు నిలిపివేతకు నిర్ణయించిన నేపథ్యంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వైసీపీ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. అయిదేళ్లుగా ఆస్పత్రులు కోరుతున్న సేవల రుసుములు పెంచకపోగా వందల కోట్ల రూపాయలు బకాయిలు పెడితే వాళ్లు మాత్రం ఎలా మనుగడ సాగిస్తారో చెప్పాలన్నారు. పేరుకు మాత్రం ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచాం, సేవలు పరిధిని విస్తరించాం అని గొప్పగా చెప్పుకునే ప్రభుత్వం పనిచేసే ఆస్పత్రులకు బిల్లులు ఇవ్వకపోతే ఏం లాభం అని ఆవేదన వ్యక్తం చేశారాయన.

సొంత కాంట్రాక్టర్లకు, కమీషన్ల కోసం వేల కోట్ల రూపాయలు బిల్లులు చెల్లిస్తున్న జగన్ పేదల ఆరోగ్యానికి కాపు కాసే ఆరోగ్య శ్రీ విషయంలో మాత్రం ఎందుకింత చిన్నచూపు చూస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. నిజానికి ఈ ప్రమాదాన్ని ముందే గుర్తించే ఖజానా నిధులు ఇష్టానుసారం దుబారా చేయకుండా అడ్డుకోవాలని, ఆరోగ్యశ్రీ వంటి



అత్యవసర సేవలకు చెల్లింపులు ఆగకుండా చూడాలని తెలుగుదేశం పార్టీ తరఫున మొదట్నుంచీ సూచిస్తూనే ఉన్నామన్నారు. అంతేకాక కోడ్ అని చెబుతున్నవి కూడా కాకమ్మ కథలే అన్న ప్రత్తిపాటి అంతకు ముందు బిల్లులు ఇవ్వకుండా వారిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలన్నారు. పైగా అమల్లోకి ఉన్న పథకానికి నిధులు ఇవ్వడానికి నిబంధనలు అడ్డుకావని, అది ఒకపక్క అయిన వారికి వేలకోట్లు సంతర్పణ చేస్తున్న తరుణంలో ఆస్పత్రుల విషయంలో మాత్రం నింధనలు ఎందుకు అడ్డుకుంటున్నాయో సమాధానం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తక్షణం బిల్లులు చెల్లించని పక్షంలో ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల సేవలు నిలిచిపోయిన ఏ ఒక్క ప్రాణానికి ఇబ్బంది వచ్చినా జగన్ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు.

# నియోజకవర్గాన్ని విద్యాకేంద్రంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం !

తిరువూరు (చైతన్యరథం) : నియోజకవర్గాన్ని ఒక విద్యాకేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తానని నియోజకవర్గ కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల నియోజకవర్గంలో పది, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన పలువురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు ప్రోత్సాహం అందజేశారు. బీటెక్ చదివే పిల్లల కోసం 100 మందికి ల్యాప్‌టాప్‌లు అందజేశారు. 20 సంవత్సరాల క్రితం ఒక్కొక్క స్టూడెంట్‌కి 1,000 రూపాయలు ఇచ్చి ఈ ప్రోత్సహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈఏడాది 600మందికి ప్రోత్సహకాలు అందించబోతున్నటులు కొలికపూడి వెల్లడించారు.




# శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల్లో మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. మంగళవారం గుంటూరు ఎటుకూరు రోడ్ లోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు కుంకుమ పూజలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల విశిష్ట కలిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కృప ప్రతిఒక్కరిపై ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారి ప్రతిష్టను, దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందేలా కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వెంకట్, ఈరంటి వరప్రసాద్, కొనకళ్ళ సత్యం, పక్లెం శేఖర్, గుడివాడ రవి, కోట శేషగిరి, బద్రీనాథ్, అరవపల్లి శీను, బుజ్జి, కరిముల్లా, దొంతు మహేష్, కుప్రావూరు సావిత్రి, శేఖర్, కన్నా, పాపారావు, జిజ్జుర్ శివ, శ్రీనివాసరావు, నూడిల్స్ హరి, నేరెళ్ల హరి, గుడివాడ వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# పామర్రు ప్రజలకే ఈ జీవితం అంకితం



**- కట్టెకాలే వరకు ప్రతి ఒక్కరికీ అండగా నడుస్తా**
**- ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా.. ప్రతి గడపకూ కాపలా నిలుస్తా**
**- చదలవాడ యేసు మరియమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న వర్ల కుమార్ రాజా**

పామర్రు (చైతన్యరథం): ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన పామర్రు ప్రజల రుణం తీర్చుకోవడం తన కర్తవ్యమని ఎన్డీఏ పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా అన్నారు. కట్టెకాలే వరకు నియోజకవర్గంలోని ప్రజలకు తోడుగా నిలుస్తానన్నారు. ప్రతి ఇంటికీ పెద్ద కొడుకుగా, ప్రతి గడపనా కాపలాగా నిలుస్తానన్నారు. తోట్లవల్లూరు మండలం యాకమూరు తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకురాలు చదలవాడ యేసు మరియమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. తోడుగా నిలిచిన ప్రతి కార్యకర్తకూ, పౌరుడికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న వారు ఓడిపోగానే ఎక్కడున్నారో కూడా తెలియని విధంగా పారిపోతున్నారు. కానీ, తాను అనునిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల కోసం బతుకుతానన్నారు. పారిపోయేవాడు నాయకుడు ఎలా అవుతాడని ప్రశ్నించారు. జూన్ 4 నుండి ప్రతి రోజూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులు వేయబోతున్నానని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప్పులేటి కల్పన, మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, శనివారపు కృష్ణ సుమన్, చొప్పరపు సుబ్రమణ్యం, వీరంకి వరహాలురావు, వంపుగడల ఫ్రాన్సిస్, ఓగిరాల లక్ష్మయ్య, వల్లూరు కిరణ్, తెలుగు మహిళలు, గ్రామస్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఉన్న పల్నాడును వైసీపీ నేతలు వల్లకాడు చేశారు

**- మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**





పొన్నూరు (చైతన్యరథం): అధికారులను మార్చిన చోటే అల్లర్లు జరిగాయని వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ధ్వజమెత్తారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడును వైసీపీ నేతలు వల్లకాడు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది పోలీసు అధికారులతో వైసీపీ నేతలు కుమ్మక్కై టీడీపీ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు చేసి విధ్వంసం సృష్టించారని ధూళిపాళ్ల దుయ్యబట్టారు. ఇప్పుడు ఏమి లేనట్లు సిగ్గు లేకుండా చంద్రబాబు, తెలుగుదేశం పార్టీపై అబాండాలు మోపుతున్నారని మండిపడ్డారు.

ఎవరు ఎవరిపై దాడి చేశారో వీడియోలు లేవా, స్థానిక ప్రజలు చెప్పడం లేదా? అని ప్రశ్నించారు. ఐదేళ్ల నుంచి వైసీపీ రౌడీలు, గూండాలు చెలరేగిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారం కోల్పోతున్నామన్న అక్కసుతో దాడులతో చెలరేగిపోయారన్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని అయినా ప్రజలు వైసీపీని, జగనాసురుడిని ఓడించాలనే కసితో అర్ధరాత్రి వరకు క్యూలో వేచి ఓటు వేశారని ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొ న్నారు. ఓటమిని గ్రహించిన వైసీపీ నేతలు సాకులు చెప్పుకుంటూ ప్రతిపక్షాలు, పోలీసు అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎల్లకాలం అబద్దాలు, తప్పుడు ఆరోపణలతో ప్రజలను మోసం చేయలేరు అనే సంగతిని గ్రహించి ఇకనైనా వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు.

జూన్ 4 తర్వాత మిగిలిన వైసీపీ నేతలు కూడా రాష్ట్రం విడిచి పారిపోవడం ఖాయమన్నారు.

# జూన్ 4 తర్వాత వైసీపీ అడ్రస్ గల్లంతు

**- చంద్రబాబును విమర్శించే స్థాయి జోగి రమేష్ కు లేదు**
**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని కొందరు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు ఇంకా జగన్ కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని, జగన్ ఎన్ని విధ్వంసాలు సృష్టించినా ప్రజాస్వామ్యంలో తెలుగుదేశం కూటమి గెలుపు ఖాయమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఓటమి భయంతోనే నాయకుల కళ్ళల్లో కనిపిస్తుందని ఓడిపోతామనే భయంతో టీడీపీ నేతలపై వైసీపీ మూకలు దాడులకు పాల్పడుతున్నాయని అన్నారు. జగన్ విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలి... అదే చంద్రబాబు విదేశాలకు వెళ్లాలంటే ఎలాంటి అనుమతులు అవసరం లేదన్నారు. చంద్రబాబును విమర్శించే స్థాయి జోగి రమేష్ కు లేదని, ఓడిపోతున్నామనే ఆలోచనలో ఉన్న వైసీపీ నాయకులు మీడియా ముందు ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అల్లర్ల వెనుక వైసీపీ హస్తం ఉందని, సిట్ అధికారుల నివేదికలో కూడా ఇదే బహిర్గతం కాబోతుందన్నారు. జూన్ 4న వైసీపీ ఓడిపోవడం ఖాయమని, ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం తథ్యమని పాతర్ల రమేష్ ధీమా వ్యక్తం చేశారు. పల్నాడులో జరిగిన హింసాత్మక ఘటనలకు వైసీపీ నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రమేష్ హెచ్చరించారు.

# లోన్లు త్వరగా తీర్చేయాలా..?



మన మధ్య తరగతి కుటుంబంలోని చాలా మంది అవసరాలకు మించి వస్తువులు కొనుగోలు చేస్తుంటారని చాల ఏళ్లుగా ప్రచారంలో ఉంది. లేని ఆర్భాటాలకు పోయి కావాల్సినంత నగదు దగ్గర లేకపోయినా... ఈఎంఐ ల రూపంలో ఖరీదైన వస్తువులు కొంటుంటారు. తర్వాత ఆ అప్పులు తీర్చడానికి జీతమంతా ఖర్చు చేస్తుంటారు. కొందరైతే ఏకంగా అధిక వడ్డీలకు అప్పు తెచ్చిమరీ తీరుస్తుంటారు. తర్వాత ఈ అప్పు.. ఆ అప్పు అన్నీ కలిసి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోతుంటారు. దీనంతటికీ కారణం పక్కవారిని చూసి విలాసవంతమైన జీవితాన్ని కోరుకోవడం. 'చాలా మందికి సరైన అవగాహన కల్పించేవారు, కావాల్సిన మార్గదర్శకాలు సూచించేవారు ఉండకపోవడం కూడా ఈ ఉచ్చులో 'చిక్కుకుపోవడానికి కారణమవుతుంది. అసలు ఈ లోన్లన్నీ క్రమంగా ఎలా తీర్చాలి, అలాగే వీటిని తీరుస్తూ కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలనే విషయాలు, పాటించాల్సిన పద్ధతులు, క్రమంగా సంపద పెంచుకునే అంశాలను ఇప్పుడు తెలుసుకుందాం.

## ఫైనాన్షియల్ ప్లానింగ్



మనందరికీ ఆర్థిక పాఠాలు అంటే... వచ్చే జీతంలో నుంచి వేటికెంత ఖర్చు చేయాలో చెప్పే ఫైనాన్షియల్ ప్లానింగ్, రూ. 50వేల నుంచి రూ.1లక్ష వరకు జీతం తీసుకునేవారు జీతంలో నుంచి దేనికెంత అని విభజించి ఈఎమ్ఐలు వంటివి తీర్చొచ్చు. కానీ పట్టణాల్లో రూ.20వేల లోపు సంపాదించేవారి పరిస్థితి ఎలా ఉంటుందంటే... వచ్చే జీతంతో వారు బతకడమే కష్టం అందులో నుంచి విభజించి అప్పులు తీర్చాలంటే అది చాలా కష్టం. పై నుంచి అప్పులు చేయాల్సి వస్తుంది. ఇటీవల నిర్వహించిన ఓ సర్వే ప్రకారం... జీతం తీసుకునే ప్రతీ 100మందిలో 45 మంది శాలరీ డబ్బంతా ఖర్చు చేస్తూ... మరుసటి నెల జీతం వచ్చే సరికి అప్పులు చేస్తున్నారు. అందులో ప్రతీ 15 మంది 20వ తేదిలోపే అప్పు చేస్తున్నారని తేలింది. అయితే ఇలాంటి పరిస్థితుల్లో వీటిని తీర్చడం కష్టమే అనిపిస్తుంది కదా... కాని కొన్ని పద్ధతులతో ప్రణాళికాబద్ధంగా వీటిని తీర్చొచ్చు. అలాగే అప్పులు లేనివారు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవచ్చు.

## ముందుగా అధిక వడ్డీ ఉన్నవి తీర్చేయండి



'మీరు ముందుగా లోన్లు క్రమంగా తీర్చేయాలి అనే ఆలోచన రాగానే ముందుగా దాన్ని దృఢంగా నిశ్చ యించుకోండి. ఆ తర్వాత కడుతున్న అప్పులన్నింటినీ కలిపి ఒక దగ్గర రాసుకోండి అందులో ఏది. ముఖ్యమైనదో... ఇందులో దేనికి ఎక్కువ వడ్డీ చెల్లిస్తున్నారో మార్క్ చేయండి. దీన్ని రుణ ఆకస్మిక పద్ధతి అని కూడా అంటారు. అంటే ఎక్కువ కాలం తక్కువ వడ్డీ ఉన్నవి... అలాగే తక్కువ కాలమైనా ఎక్కువ వడ్డీ ఉన్నవి లోన్ రూపంలో ఉంటే వాటిలో మీకు ఇంటిలోన్, పర్సనల్ లోన్, ఫైనాన్సింగ్ లోన్, ఎడ్యుకేషన్ లోన్, చేతిబదులు, కార్ లోన్, క్రెడిట్ కార్డ్ వంటివాటిని లెక్కేసుకోండి. వీటన్నింటిలో హోమ్ లోన్ తక్కువ వడ్డీతో ఎక్కువ కాలం ఉంటుంది. ముందుగా దీన్ని క్లియర్ చేయాలనుకోకండి. మీరు ఫైనాన్స్‌గా రూ.3, రూ.5 వంటి అధిక వడ్డీలకు తీసుకున్న వాటిని క్లియర్ చేయండి. దీనివల్ల తీసుకున్న అప్పునకు ఏడాదికి 50%- 60శాతం వరకు వడ్డీ చెల్లిస్తున్నారని గుర్తుంచుకోండి. రూ.1లక్షకు రూ.5 వడ్డీ లెక్కన అప్పు తీసుకన్నారనుకుందాం. నెలకు రూ.5వేలు ఏడాదికి రూ.60వేలు వడ్డీ చెల్లిస్తున్నట్టు. కాబట్టి దీన్ని తక్షణం తీర్చేవాటిలో ముందు వరుసలో చేర్చండి.

## అప్పు తీర్చే మార్గం ఎలా ?

చెప్పడానికి బాగానే ఉంది. అప్పు తీర్చలేకే కదా అప్పు చేసింది. పరిస్థితి 'బాగాలేకే కదా అప్పులు చేసింది అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అయితే ముందుగా మీకు వస్తున్న రాబడి అయ్యే ఖర్చులను పూర్తిగా బేరీజు వేసుకోండి. వాటన్నింటి ఒక చోట రాసుకోండి ఇందులో మీకు చిన్న చిన్నవే కదా అని చేసే ఖర్చులు నెలాఖరున పెద్ద ఖర్చుగా కనిపిస్తాయి. ముందుగా వాటిని తగ్గించాలి. తర్వాత మీరు చేసే 'దురలావాట్ల ఖర్చులు కూడా లెక్కేయండి. వాటన్నింటినీ తగ్గిస్తే నెలలో రూ.5,6 వేలకుపైగానే మిగులుతాయి. అంతేకాదు మానసిక ఒత్తిడిని పెంచే అప్పులు ఉంటాయి. చేతిబదులుగా తీసుకున్నవాటిని పదే పదే అడుగుతుంటారు కదా వాటిని తీర్చేయాలి. ప్రతీ చోట ఖర్చు తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలి. అవసరం లేనంత పెద్ద ఇంట్లో ఉంటుంటే కచ్చితంగా సరిపోయేంత చిన్న ఇంటికి మారిపోవాలి. అలాగే ఇంట్లో వాడని, ఖరీదైన వస్తువులు ఉంటే వాటిని అమ్మేయండి. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తులు ఏమాత్రం పెరగకపోతుంటే, వాటిని కూడా అమ్మేసి ఈ మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవాలి. దీంతో కొత్తమార్గాలను ఆలోచించేందుకు అవకాశం దొరుకుతుంది. అధిక ధర పెట్టి క్రెడిట్ కార్డు మీద కొనుగోలు చేసిన సందర్భంలో చెల్లించలేకపోతుంటే ఓసారి బ్యాంకును సంప్రదించండి. దాన్ని ఈఎమ్ఐ లేదా పర్సనల్ లోన్ కిందికి కన్వర్ట్ చేస్తాయి.

## అదనపు ఆదాయ మార్గాలను సృష్టించుకోవడం..

తక్కువ కాలం ఉండే ఫైనాన్సియల్ లోన్లు చెల్లించ డానికి తక్కువ వడ్డీకి పర్సనల్ లోన్లు ఉన్నాయేమో బ్యాంక్‌ను సంప్రదించండి. ఈ లోన్‌తో అధిక వడ్డీల అప్పులను తీర్చేయండి. చేతి బదులుగా తీసుకున్న వారికి కూడా ఇది వర్తిస్తుంది. దీనితర్వాత ఆదాయ మార్గాలను సృష్టించుకోవాలి. జీతం మీదే ఆధారపడ కుండా వివిధ ఆదాయ మార్గాలపై దృష్టిపెట్టాలి. దీనికోసం ఒకవేళ మీలో మరేదైనా స్పెషల్ టాలెంట్ ఉంటే దానితో కూడా సంపాదించవచ్చు. లేదా మీరు కొంత ఖర్చు చేసి సంపాదించాలనుకుంటే మీకు తెలిసిన విద్యను యూట్యూబ్, ఇన్‌స్టా ద్వారా యాడ్స్ లోపెట్టి కోర్సులు, క్లాస్‌ల వంటివాటితో అదనంగా సంపాదించేందుకు మార్గాలను సృష్టించు కోవచ్చు. అలాగే మీరు మంచి నెట్‌వర్క్ పెంపొం దించుకోవాలి. అదే మీకు కొండంత ఆదాయం తెచ్చి పెడుతుంది. ఎలా అంటే ఇటీవల పెట్టుబడులపైకి అందరి దృష్టి మళ్లింది. రియల్ ఎస్టేట్ ఏజెంట్, మధ్యవర్తిగా ఉండి కమీషన్ రూపంలో కొంత ఆదాయం సంపా దించవచ్చు. దీనికి కావాల్సిందల్లా సమాజంలో మంచి పేరు. స్థలాలు కొనాలన్నా, అమ్మా లన్నా అప్పుడు మిమ్మల్నే సంప్రదిస్తుంటారు. కమ్యూ నిటీ డెవలప్ చేసుకుంటే మీరు 'చిన్న సైడ్ బిజినెస్ మొదలుపెట్టినా సక్సెస్ అవుతారు. వీటన్నింటిని కాస్త జాగ్రత్తగా పాటిస్తూ... జీవితాన్ని చక్కగా తీర్చిదిద్దుకునేందుకు నేటి నుంచే ప్రయత్నించండి.



# అంపశయ్యపై ఆరోగ్యశ్రీ

**- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు**



**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లుగా ఆరోగ్యశ్రీ అంపశయ్యపై ఉందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నాన్న కంటే రెండు అడుగులు ముందుకు వేస్తానని చెప్పిన జగన్... 100 అడుగులు వెనక్కి వేశారని అన్నారు. జంగారెడ్డిగూడెంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తండ్రి తెచ్చిన పథకానికి తూట్లు పొడిచిన తనయుడిగా పాలకుడిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిపోయారని అన్నారు. గడిచిన సంవత్సర కాలంగా ఆరోగ్యశ్రీ నెట్వర్కింగ్ హాస్పిటల్స్ రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిలు చెల్లించకపోతే వైద్య సేవలు నిలిపివేస్తామని పలుమార్లు డెడ్‌లైన్లు విధించిన ముఖ్యమంత్రి నుంచి కనీస స్పందన లేకపోవడం పేదల ఆరోగ్యంపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధిని తెలియ జేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మారుస్తూ దాదాపు 1500 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను ఆస్పత్రికి చెల్లించకుండా పేదలకు వైద్యాన్ని దూరం చేస్తున్న దుర్మార్గపు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. మొదట నుంచి పేదల ఆరోగ్యం అంటే జగన్మోహన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని కరోనా సమయంలో కనీస జాగ్రత్తలు కూడా తీసుకోకుండా అనేకమంది అసువులు బాసడానికి కారణమయ్యారని దుయ్యబట్టారు. వెయ్యి రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని చెప్పి కోట్లాది రూపాయల ప్రకటన చేయడం తప్ప వాస్తవంగా ఎక్కడ అమలు కాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

వేళల్లో జబ్బులు ఆరోగ్యశ్రీ పట్టికలో చేర్చిన ముఖ్యమైన క్యాన్సర్ బ్రెయిన్ వంటి వాటికి ఆరోగ్యశ్రీలో వైద్యం చేసుకోవడానికి పేదలకు అవకాశం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో సోకులు చేయడం తప్ప ఎక్కడ సరైన పద్ధతిలో ఆలంబించిన దాఖలాలు లేవని వర్షాకాలంలో అత్యధికంగా ప్రభులే అంటువ్యాధులకు గానీ, జ్వరాలకు గానీ కనీసం ఒక రివ్యూ చేసిన సందర్భం కూడా లేదన్నారు. ఆ శాఖ మంత్రిగా విడుదల రజిని ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప... తన శాఖపై కనీస అవగాహన లేకపోవడం బాధాకరమని, జూన్ 4 తర్వాత వెలువడే ఫలితాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని, తరువాత ఆరోగ్యశ్రీని మెరుగైన సేవలతో పేదలకు సరైన వైద్యం అందించే పరిస్థితులు రాష్ట్రంలో రాబోతున్నాయని అన్నారు. ఈసీ తగు చర్యలు తీసుకుని వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించే విధంగా సిఎస్ కు ఆదేశాలు ఇవ్వాలని శేషు కోరారు.

# బారాముల్లాలో భారీగా పోలింగ్

- కశ్మీర్ ప్రజల మనస్సుల్లో మార్పు
- అభివృద్ధి కోసం ఓటేసిన మహిళలు, యువత



**శ్రీనగర్:** దేశవ్యాప్తంగా ఐదో దశ పోలింగ్‌లో భాగంగా సోమవారం 49 లోకసభ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగ్గా అందులో కశ్మీర్ లోయలోని బారాముల్లా కూడా ఒకటి. ఈ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ప్రజలు ముందుకొచ్చి ఓటు వేశారు. 1996 నాటికి అత్యధిక పోలింగ్ శాతమైన 46.65 శాతాన్ని దాటి ఈసారి అత్యధికంగా 58.17 శాతం పోలింగ్ నమోదయ్యింది. పెద్ద సంఖ్యలో మహిళలు, తీవ్రవాదుల బంధువులు, నిషేధించిబడిన జమాతే ఇ ఇస్లామ్(జెఇఐ)కు చెందిన కార్యకర్తలు సైతం ఓటింగ్‌లో పాల్గొన్నారు.

"బారాముల్లాలో ఓటింగ్ సందర్భంగా ఒక్క హింసాత్మక సంఘటన కూడా చోటు చేసుకోలేదు. సోపోర్‌లో 2019లో నాలుగు శాతం మాత్రమే పోలింగ్ నమోదవ్వగా ఈసారి అది 44 శాతానికి పెరిగింది" అని జమ్ము కాశ్మీర్ ప్రధాన ఎన్నికల అధికారి పి.కె.పోల్ చెప్పారు. సోపోర్‌లో పరిస్థితి గతంతో పోల్చుకుంటే ఈసారి పూర్తి భిన్నంగా ఉంది. గతంలో ఓటు వేసేందుకు క్యూలైన్లలో ఎవ్వరూ కనిపించేవారు కాదు. కానీ ఈసారి ఓటేసేందుకు జనం పోటెత్తారు. ఉగ్రవాద సంస్థ జెఇఐకి ఇది పెట్టని కోట. ప్రముఖ వేర్పాటువాద నేత సయ్యద్ అలీ షా గిలానీ పుట్టిన ప్రాంతం ఇది. సోపోర్ మార్కెట్ అధ్యక్షులు అష్రఫ్ గనీ తన జీవితంలో తొలిసారి ఓటు వేశారు. ఆయన మాట్లాడుతూ "గతంలో సోపోర్‌లో ఒకటి లేదా రెండు శాతం మాత్రమే పోలింగ్ నమోదయ్యేది. పరిస్థితులు కారణంగా ఇప్పటి వరకు నేను అసలు ఓటే వేయలేదు. కానీ ఈసారి సోపోర్‌లో అభివృద్ధి, ప్రగతిని చూసేందుకు ప్రజలంతా ఓటు వేశారు. ఇప్పటికీ ఈ ప్రాంతం నీటి కొరత, అధిక విద్యుత్ ఛార్జీలతో బాధపడుతోంది. యువత కూడా ముందుకొచ్చి ఓటు వేశారు" అని చెప్పారు.

పోలీసులు తమ పట్ల కఠినంగా వ్యవహరించిన తీరు పట్ల ఈ పట్టణంలోని చాలా మంది ఓటర్లు మాట్లాడుకుంటున్నారు. ఉద్యోగ పత్రాలను తనిఖీలు చేయడం, ఇళ్లకు తాళాలు వేయడం, తీవ్రవాదులకు బంధువుల అయినందున పాస్‌పోర్టులు ఇచ్చేందుకు నిరాకరించడం లాంటి సమస్యలను ప్రస్తావిస్తున్నారు. "ఈ ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన నేత తాము ఇన్నాళ్లు పడ్డ బాధలను పోగొడతాడనే నమ్మకంతో ఉన్నాం" అని ఒక ఓటర్ పేర్కొన్నారు.

సోపోర్ అభివృద్ధి కోసం తాను వచ్చి ఓటు వేస్తున్నట్లు ప్రముఖ తీవ్రవాది బిలాల్ మిర్ సోదరుడు దావుద్ మిర్ చెప్పారు. తన సోదరుడు మిలిటెంట్ అయినందున తన మరో ఇద్దరు సోదరులు కూడా జైల్లో ఉన్నట్లు అతను చెప్పారు. "ఒక సోదరుడు కుప్వారా జైల్లో...మరో సోదరుడు జమ్ము జైల్లో ఉన్నాడు. తీవ్రవాది అయిన మా సోదరుడ్ని ఇంటికి రప్పించేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. కానీ ప్రభుత్వం మా సోదరులను జైలు నుండి విడుదల చేయాలి" అని దావుద్ మిర్ కోరారు. బారాముల్లా జిల్లాకు చెందిన ఇతర తీవ్రవాదుల బంధువులైన ఉమర్, ఓమర్ అబిద్ కూడా వచ్చి ఓటు వేశారు.

నిషేధించిన ఉగ్రవాద సంస్థ జెఇఐ సంస్థ సభ్యులు కూడా బారాముల్లా-హంధ్వారా-సోపోర్ బెల్ట్‌లో ఓటింగ్‌లో పాల్గొన్నారు. "1968 నుండి నేను ఓటు వేస్తున్నాను. అయితే 1987లో రిగ్గింగ్ కారణంగా ఎన్నికల ప్రక్రియపైన మాకు పూర్తిగా నమ్మకం పోయింది. కానీ రిగ్గింగ్ జరగకుంటే...జెఇఐపై నిషేధం ఎత్తివేస్తే మేం ఓటింగ్‌కు వస్తాం. అయితే ఈసారి పరిస్థితిని అంచనా వేసుకొని ఓటు వేయాలని నిర్ణయించుకున్నాను" అని జెఇఐ సభ్యుడు గులాం ఖదీర్ లోనీ చెప్పారు.

ఓటు వేసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో బారులు తీశారు. మగవారు కంటే అధికంగా వీరు ఓటింగ్‌లో పాల్గొన్నారు. మొదటి ఆరు గంటల్లో సోపోర్‌లో 55,959 మంది మహిళలు ఓటు వేయగా పురుషులు 55,385 మంది మాత్రమే. అదే బారాముల్లా పట్టణంలో 63,375 మంది మహిళలు ఓటింగ్‌లో పాల్గొనగా పురుషులు 63,303 మంది మాత్రమే పాల్గొన్నారు. పత్తన్‌లో 51,525 మంది మహిళలు ఓటు వేయగా పురుషులు 50,730 మంది మాత్రమే వేశారు. త్రెగామ్‌లో 39,547 మంది మహిళలు ఓటు వేయగా...38,802 మంది మాత్రమే పురుషులు ఓటు వేశారు. "మాకు సహాయం చేసే వారి కోసం ఓటు వేశాం. మా పిల్లల భవిష్యత్ కోసం ఓటు వేశాం. శాంతి స్థాపన కోసం ఓటు వేశాం" అని మహిళలు తెలిపారు.

బారాముల్లా నియోజకవర్గంలో 17.54 లక్షల మంది ఓటర్లు ఉండగా 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ప్రధాన పోటీ మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి ఒమర్ అబ్దుల్లా, జెకేపీసీ అభ్యర్థి సాజాద్ లోన్, అవామీ ఇత్తేహాద్ పార్టీ అభ్యర్థి ఇంజనీర్ రషీద్ మధ్య నెలకొంది. ఇంజనీర్ రషీద్‌ను టెర్రరిస్టులకు నిధులు అందజేశారనే నేరం మీద జైల్లో పెట్టారు. 2019 ఆగస్టు నుండి ఆయన తీహార్ జైల్లో ఉన్నారు.

## 'కనీసం ఓటు కూడా వేయరా?'

తమ ఎంపీకి బీజేపీ నోటీసులు



**ఢిల్లీ:** బీజేపికి చెందిన కేంద్ర మాజీ మంత్రి జయంత్ సిన్హా గత కొద్ది రోజులగా పార్టీ కార్యక్రమాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నాడు. జార్ఖండ్‌లోని హాజారీబాగ్ స్థానం నుండి ఎంపీగా ఉన్న జయంత్ సిన్హా ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నారు. పర్యావరణ అంశాలపై పని చేయాలనే కోరికతో తనను ప్రత్యక్ష ఎన్నికల బాధ్యతల నుండి తప్పించాలని మార్చిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాను కోరారు. దీంతో ఈ ఎన్నికల్లో ఈ స్థానంలో పోటీ చేసే అవకాశం మనీష్ జైశ్వాల్‌కు పార్టీ ఇచ్చింది. ఇక అప్పటి నుండి జయంత్ సిన్హా పార్టీ సంస్థాగత కార్యక్రమాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. ఎటువంటి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనలేదు. అయితే తన నియోజకవర్గమైన హాజారీబాగ్‌లో ఐదో దశ ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ జరిగింది. అయితే జయంత్ సిన్హా కనీసం ఈ ఓట్ హక్కు కూడా వినియోగించుకోలేదు. దీంతో బీజేపీ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కనీసం ఓటు కూడా వేయలేకపోయారా అంటూ నోటీసులు పంపించింది. "హజారీబాగ్ లోక్‌సభ స్థానం అభ్యర్థిగా మనీశ్ జైస్వాల్‌ను ప్రకటించినప్పటి నుంచి మీరు పార్టీ సంస్థాగత కార్యాచరణ, ఎన్నికల ప్రచారంపై ఆసక్తి కనబర్చడం లేదు. కనీసం ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన అవసరాన్ని కూడా మీరు గుర్తించలేదు. మీ ప్రవర్తన వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతింది" అని భాజపా ఆ నోటీసుల్లో పేర్కొంది. దీనిపై రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అయితే, ఈ నోటీసులపై సిన్హా ఇంకా స్పందించలేదు. ఒకప్పటి బీజేపీ సీనియర్ నేత యశ్వంత్ సిన్హా కుమారుడే జయంత్ సిన్హా. ప్రస్తుతం యశ్వంత్ సిన్హా తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు.

## నోరు జారిన బీజేపీ నేత సంబిత్ పాత్ర

ప్రాయశ్చిత్తంగా ఉపవాసం

**భువనేశ్వర్:** ఒడిశాకు చెందిన ప్రముఖ బీజేపీ నేత సంబిత్ పాత్ర ఇప్పుడు అందరికీ లక్ష్యంగా మారాడు. ఇందుకు కారణం ఆయన నోరు జారడమే. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదస్పదమయ్యాయి. ప్రధాని మోదీని పూరీ జగన్నాధుడితో పోలుస్తూ ఆయన కొన్ని మాటలను నోరు జారారు. దీనిపై ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున విరుచుకుపడుతున్నాయి. ముఖ్యంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, బిజూ జనతాదళ్ నేత నవీన్ పట్నాయక్ సంబిత్ పాత్రపై విమర్శలు గుప్పిస్తున్నారు. జగన్నాధుడు విశ్వానికి ప్రభువు అని, ఆయన వ్యాఖ్యలు కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశాయని అన్నారు. దీనిపై సంబిత్ పాత్ర స్పందిస్తూ తనను క్షమించాలని కోరారు. పొరపాటున నోరు జారానన్నారు. ఇది అనుకోకుండా జరిగిందని, దీనికి ప్రాయశ్చిత్తంగా ఉపవాసం చేస్తున్నానని చెప్పారు. "నేను చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ప్రధాని మోదీ రోడ్‌షో తర్వాత పలు మీడియా ఛానెళ్లతో మాట్లాడాను. అన్నిచోట్ల మోదీ... పూరీ జగన్నాథుడికి పరమభక్తుడు అని చెప్పాను. కానీ మరోచోట మాట్లాడుతూ అందుకు విరుద్ధంగా స్పందించాను. అది అనుకోకుండా జరిగిన తప్పు. కానీ ఇది కొందరిని బాధించి ఉంటుంది. దేవుడు కూడా అనుకోకుండా చేసిన తప్పుల్ని క్షమిస్తాడు. నోరు జారినందుకు ప్రాయశ్చిత్తంగా ఉపవాసం చేయాలని నిర్ణయించుకున్నాను" అంటూ సంబిత్ పాత్ర వివరణ ఇచ్చారు.



## ఆప్ నేతలను కోర్టుకు లాగుతా

- ఎంపీ స్వాతి మాలీవాల్ ఫైర్



**ఢిల్లీ:** ఆప్ నేతలు తనపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, వారందర్నీ తాను కోర్టుకు లాగుతానని ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మాలీవాల్ హెచ్చరించారు. ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారని, ఇది తన కుటుంబానికి ప్రమాదకరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ఇటీవల స్వాతి మాలివాల్‌పై ఆప్ నేతలు భౌతిక దాడులకు పాల్పడ్డారని కేసు నమోదైన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కేజ్రీవాల్ అసిస్టెంట్ భిబవ్‌కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటి నుండి స్వాతి మాలీవాల్, ఆప్ నేతల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటోంది. నిజం మాట్లాడినందుకు పార్టీ మొత్తం తనను ట్రోల్ చేస్తోందని స్వాతి మాలీవాల్ బాధపడ్డారు. పార్టీలోని ప్రతి ఒక్కరినీ పిలిచి తన వ్యక్తిగత వీడియోలు ఇవ్వాలని కోరుతున్నారని, వాటిని తీసుకున్న తర్వాత సోషల్ మీడియాలో లీక్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తనపై దాడి జరిగిన ఘటనపై విచారణ జరుగుతున్న సమయంలో ఆప్ నేతలు తమ కార్ల నెంబర్లతోపాటు తన వ్యక్తిగత వివరాలను లీక్ చేస్తున్నారని, ఇది తన కుటుంబానికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. ఎక్స్ వేదికగా ఆమె స్పందిస్తూ "నేను అవినీతికి పాల్పడినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఢిల్లీ మంత్రులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. భాజపా సూచనల మేరకే చేశానని పుకార్లు సృష్టిస్తున్నారు. 2016లో నా మీద నమోదైన కేసుకు వ్యతిరేకంగా న్యాయబద్ధంగా పోరాటం చేశాను. కోర్టు అది తప్పుడు కేసని కొట్టేసింది. ఆ సమయంలో ఆప్ నేతలు నన్ను లేడీ సింగం అని పొగిడారు. వారికి నేనిప్పుడు భాజపా ఏజెంట్‌గా కనిపిస్తున్నానా? " అని ఆప్ వర్గాలను నిలదీశారు. ఢిల్లీ మంత్రులు అధికార మత్తులో ఉన్నారని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందనారు.